www.samajikatelanganadaily.in
APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

Circulated to Hyderabad, Ranga Reddy, Karimnagar, Nalgonda, Adilabad, <
Mahbub Nagar, Khammam, Medak, Nizamabad

జాతీయ తెలుగు దినపత్రిక

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 253 | ఆదివారం | 04-05-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-










## ఎమ్మెల్యే చెప్పిన డోంట్ కేర్..!?



- దేవశ్రీ స్టీల్ పరిశ్రమ ముందు స్థానికుల ఆందోళన
- నీటి ట్యాంకర్లను అనుమతించాలని డిమాండ్
- పరేషాన్ లో పడ్డ దేవశ్రీ యాజమాన్యం

**షాద్నగర్/హైదరాబాద్/సామాజిక తెలంగాణ న్యూస్ మే 03**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ఎలికట్ట దేవ శ్రీ స్టీల్ పరిశ్రమ ముందు ఎలికట్ట గ్రామస్తులు మెరుపు ధర్నాకు పూనుకున్నారు. పరిశ్రమకు సంబంధించి స్థానికుల నీటి ట్యాంకర్ల విషయంలో వివాదం తలెత్తి ఆందోళనకు దారితీసింది. దీంతో తమ ట్యాంకర్లు తీసుకోవడం లేదని కేవలం ఓ వర్గానికి చెందిన రాజకీయ పార్టీ నాయకుల ట్యాంకర్లను మాత్రమే

-మిగతా 2 లో



## ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

- రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హనుమకొండ,**
ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

-మిగతా 2 లో



## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

- పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్**
తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై

-మిగతా 2 లో



## 22 మంది పాక్ సైనికులు మృతి

- పాకిస్థాన్, బలూచిస్తాన్ మధ్య తీవ్ర ఘర్షణలు..

**న్యూఢిల్లీ,**
పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రస్తుతం భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రదాడిని ఖండించకపోవడమేగాక రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న పాకిస్థాన్‌పై భారత్ గుర్రుగా ఉంది. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ దాడులకు ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో పాకిస్థాన్, బలూచిస్థాన్ మధ్య తీవ్ర ఘర్షణలు చెలరేగాయి. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ ఆర్మీపై మెరుపుదాడి చేసింది. ఈ దాడిలో 22 మంది పాకిస్థాన్ సైనికులు మృతిచెందారు. పాక్ సైన్యం చేసిన ప్రతిదాడిలో బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఆరుగురు మరణించారు.

-మిగతా 2 లో



## పాకిస్తాన్‌కు మరో షాక్ ఇచ్చిన భారత్..

### ఇక పోస్టల్, పార్శిల్ సేవలు బంద్..!

**న్యూఢిల్లీ**
పాకిస్తాన్‌కు భారత్ మరో షాక్ ఇచ్చింది. పాకిస్తాన్‌కు అన్ని రకాల పోస్టల్, పార్శిల్ సేవలను నిలిపివేస్తూ భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇకపై భూ, వాయుమార్గాల్లో ఆ దేశానికి పోస్టల్, పార్శిల్ సేవలు సాధ్యం కావని సంబంధిత వర్గాలు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్

-మిగతా 2 లో

## పేదల ఇంటి కలనేరవేరుస్తున్నా



- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

**హైదరాబాద్,**
పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం

-మిగతా 2 లో

# ఎమ్మెల్యే చెప్పిన డోంట్ కేర్..!?

(మొదటి తరువాయి)

అనుమతిస్తున్నారని దీనివల్ల తమకు అన్యాయం జరుగుతుందని స్థానికులు ఇతర పార్టీ నాయకులు పరిశ్రమ ముందు బైఠాయించారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీశైలం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య భవాని మాత ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దినేష్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు నారం శ్రీపాదరెడ్డి చింతకింది వెంకటేష్ గౌడ్ బైరమోని మల్లేష్ అంబటి శేఖర్ నాయకులు ఆర్ల యాదయ్య యాదవ్ వెంకట్ రెడ్డి యూసుఫ్ కృపాదరెడ్డి శశికాంత్ రెడ్డి బోనయ్య ఆర్ల కుమార్ ఆర్ల మహేష్ బద్దుల నరసింహులు చిప్ప రమేష్ కటికే రమేష్ మాదే పురం చెన్నయ్య పుట్టపాటి శంకర్ గుండాలరమేష్ బైరమోని కరుణాకర్ జంగం జంగం ప్రసాద్ జంగం మణికంఠ బి కృష్ణయ్య సీమ కుమార్ గున్న లోకేష్ యాదవ్ మాదే పురం అశోక్ ముత్యాల మల్లేష్ తదితరులు ఆందోళనలో బైఠాయించి యాజమాన్యం నిరంకుశ వైఖరి పట్ల నిలదీశారు.

**అసలు ఏం జరిగిందంటే..,?**

ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ శివారులోని దేవశ్రీ స్టీల్ పరిశ్రమకు నీటి సరఫరా విషయమై గ్రామంలో రెండు గ్రూపులుగా తగాదా ఏర్పడింది. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులకు సంబంధించిన వాటర్ ట్యాంకర్లను పరిశ్రమ అనుమతించడం ఇతరుల వాహనాలను అనుభవించకపోవడం పట్ల ఇతర పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ వ్యవహారంపై పరిశ్రమ యాజమాన్యాన్ని తమ వాహనాలను కూడా అనుమతించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే పరిశ్రమ యాజమాన్యం నుండి ఇలాంటి స్పందన లేకపోవడంతో శనివారం స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు. గ్రామంలో ఒకే వర్గానికి సంబంధించిన ట్యాంకర్లను పరిశ్రమలో అనుమతించడం మిగతా వారి ట్యాంకర్లను ఎందుకు అనుమతించడం లేదని వారు నిలదీశారు. మాజీ ఎంపిటిసి సభ్యులు కావలి శ్రీశైలం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య భవాని మాత ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దినేష్ రెడ్డి మాజీవాడు సభ్యులు నారం శ్రీపాదరెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడుతూ.. ఇదేం పద్ధతి అని నిలదీశారు. అయితే ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే వీరప్పల్లి శంకర్ కూడా ప్రజలకు అందరికీ అవకాశం కల్పించాలని పార్టీలకు రాజకీయాలకు అతీతంగా స్థానిక పరిశ్రమ ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పినా కూడా పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోలేదని వారు మీడియా ముందు ఆరోపించారు. ఎమ్మెల్యే శంకర్ చెప్పినా కూడా పరిశ్రమ యాజమాన్యం డోంట్ కేర్ అన్నట్టు వ్యవహరిస్తుందని వారు ఆరోపిస్తున్నారు. స్థానికంగా పరిశ్రమలు నడుపుతూ పొల్యూషన్ ప్రజలకు లాభాలు ఓ వర్గం నాయకులకా అని కూడా మండిపడుతున్నారు. పరిశ్రమలో ఆర్థిక ఉపాధి విషయంలో కూడా అందరికీ సమానంగా చూడాలని అలా చూడని యెడల పరిశ్రమను ఇక్కడ నిర్వహించకుండా ఎత్తివేయాలని స్థానికులకు అవకాశం ఇవ్వని పరిశ్రమ ఇక్కడ ఎందుకని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు.

**ఇరుక్కుపోయిన దేవ శ్రీ యజమాన్యం..**

ఇదిలా ఉండగా నీటి ట్యాంకర్ల విషయంలో దేవ శ్రీ యాజమాన్యం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. గతంలో ఏకపక్షంగా కొంతమంది బిఆర్ఎస్ నాయకులకు సంబంధించి వారి వాహనాలకు నీటి సరఫరా కోసం అనుమతి కల్పించగా మిగతా వారి ట్యాంకర్లను పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గ్రామంలో ఆ పార్టీ నాయకులతో పాటు ప్రజలు కూడా చాలామంది అవకాశం కల్పించాలని స్వచ్ఛందంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం వివాదాస్పదమైంది. సమాన అవకాశాలు కల్పించకుండా ఇలా ఏకపక్షంగా గత పది సంవత్సరాలుగా కొంతమందికి పెద్దపీట వేయడం పట్ల కంపెనీ యాజమాన్యం కూడా వివాదాల్లోకి వచ్చింది. అనవసరంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఏర్పడిన విభేదాల వల్ల తమకు ఇబ్బంది కలుగుతుందని కంపెనీ వర్గాలు లబోదిబోమంటున్నాయి. అయితే కంపెనీ యాజమాన్యం కూడా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని గ్రామస్తులు పలువురు చెబుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానికుల మద్దతు దొరకడంతో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది.

# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు



(మొదటి తరువాయి)

వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

# పాకిస్తాన్‌కు మరో షాక్ ఇచ్చిన భారత్..

(మొదటి తరువాయి)

విషయంలో భారత్ ఒక్కో నిర్ణయం తీసుకుటూ వస్తున్నది. ఈ క్రమంలోనే పోస్టల్, పార్శిల్ సేవలను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధం ఉన్న రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి పాల్పడింది. ఫిబ్రవరి 2019లో పుల్వామా తర్వాత కశ్మీర్‌లో మరోసారి భారీ ఉగ్రదాడి జరిగింది. ఈ దాడిలో 47 మంది సీఆర్పీఎఫ్ సైనికులు అమరులయ్యారు. తాజాగా ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ విషయంలో భారత్ కీలక చర్యలు చేపడుతూ వస్తున్నది.భద్రతా కేబినెట్ కమిటీ సమావేశంలో 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలివేశారు. అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేసింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ పౌరులు భారతదేశానికి ప్రయాణించకుండా నిషేధం అమలులోకి తీసుకువచ్చింది. భారత్‌లో ఉన్న పాకిస్తాన్ పౌరులు భారతదేశం విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం సమయం ఇచ్చింది. అదే సమయంలో ఆ దేశం వాణిజ్య సంబంధాలను నిలిపివేసింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ.. నిందితులకు కఠిన శిక్ష విధించాల్సిందేనన్నారు. ఉగ్రదాడి ఘటన చూసిన తర్వాత నుంచి ప్రతి భారతీయుడు రక్తం మరిగిపోతుందన్నారు. కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటుండడం, ప్రజాస్వామ్యం బలపడుతున్న క్రమంలో పర్యాటకుల రాకతో ఇక్కడి ప్రజల ఆదాయం పెరుగుతూ వస్తుంటే శత్రువులు ఓర్వలేకపోయారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పేదల ఇంటి కలనేరవేరుస్తున్నాం

(మొదటి తరువాయి)



సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

# ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

**-వరుసగా రెండోసారి ఎన్నిక..మోడీ అభినందన**



**సిడ్నీ, మే3**

ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు (76) దాటేసింది. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదల వంటి సమస్యలే ప్రధాన అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. ఆల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు- ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రేలియన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని తన విజయ ప్రసంగంలో ఆల్బనీస్ తెలిపారు. వరుసగా రెండోసారి ఎన్నికైన ఆల్బనీస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అఖండ విజయం సాధించి ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి ఎన్నికైనందుకు అభినందనలు. ఈ తీర్పు మీ నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని సూచిస్తోందన్నారు. ఇండో- పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వం కోసం మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేలా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు

# 22 మంది పాక్ సైనికులు మృతి



(మొదటి తరువాయి)

పాకిస్థాన్‌లోని కొన్ని పట్టణాల్లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ పాగా వేసినట్లు సమాచారం. కాగా బలూచిస్థాన్ పాకిస్థాన్‌లోని అతిపెద్ద ప్రావిన్స్. అయితే జనాభాపరంగా చూస్తే అతి తక్కువ జనాభా కలిగిన ప్రావిన్స్. బలూచిస్తాన్‌లో ఎడారి ప్రాంతం ఎక్కువ. దాంతో అక్కడి ప్రజలు బలూచ్ జాతీయులు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. దాంతో అక్కడి ప్రజలను పాకిస్తాన్ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోదు. ఈ నేపథ్యంలో బలూచ్ జాతీయుల హక్కుల కోసం బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏర్పాటై పాకిస్థాన్‌తో పోరాటం చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పాక్ సైన్యంపై బీఎల్ఏ దాడి చేసింది.

సామాజిక తెలంగాణ

మే 4,ఆదివారం 2025

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సమ్మెను జయప్రదం చేయండి.

**యాచారం సామాజిక తెలంగాణ న్యూస్ మే3**

యాచారం మండల ఎంపీడీవో నరేందర్ రెడ్డి గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లనుతీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేస్తుందని ఈ విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ విధానాలను తిప్పికొట్టాలని డిమాండ్తో ఈ నెల 20న జరిగే సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు తదితరులు పాల్గొన్నారు



**డిమాండ్స్**

1.నాలుగు లేబర్ కోడ్లను అమలను చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు.

2.స్థానిక సంస్థలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కేటాయించాలని అన్నారు.

3. గ్రామపంచాయతీ సిబ్బందిని కూడా 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకోవాలి ఉద్యోగ భద్రత కల్పించాలి.

4. పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలి

5. కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి

6. గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించాలి

7. జియో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిరి అన్నిటిని కొనసాగించాలి

8. ఆరో బార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలి అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలి

9. పంచాయతీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు చెల్లించాలి

10. అనారోగ్యానికి గురైన చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి

ఈ సమస్యలపై మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండాల బ్రహ్మయ్య, సిఐటియు యాచారం మండల కన్వీనర్ చందు నాయక్, సిఐటియు జిల్లా నాయకులు పోచమని కృష్ణ, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు బోడ కృష్ణ, గ్రామపంచాయతీ కార్మికులు జంగయ్య ,శంకర్, రాజు, పాండయ్య తదితరులు పాల్గొన్నారు

# పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఔటురీచు వ్యాక్సిన్ ప్రోగ్రాంను సందర్శించిన

## వరంగల్ జిల్లా వైద్య శాఖ అధికారిబోధబోయిన సాంబశివరావు

**సామాజిక తెలంగాణ న్యూస్ పర్వతగిరి**



ఈరోజు పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఔట్రీచ్ వ్యాక్సిన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి వ్యాక్సిన్ సరిగ్గా జరుగుతుందా లేదా అని సంబంధిత సిబ్బందిని అడిగితెలుసుకున్నారు .వ్యాక్సిన్ తీసుకున్న పిల్లల తల్లిదండ్రులతో వైద్యశాఖ అధికారి అర్హులైన పిల్లలకు ఈ వ్యాక్సిన్ తప్పకుండా ఇప్పించాలి అని తెలియజేశారు .అదేవిధంగా వైద్య సిబ్బంది సేవలు మీరు తప్పకుండా వినియోగించుకోవాలని తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో Dr=ఉదయ్ రాజు Dr పర్వతగిరి , కంప్యూటర్ నాగరాజు ,డా,,రమ,సామ్రాజ్యం ,ఆశా వర్కర్స్ వల్లం దాస్ లక్ష్మీస్వప్న డాక్టర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ వెంకన్న మరియు స్థానిక పర్వతగిరి టౌన్ అధ్యక్షులు డాక్టర్ జిల్లా శ్రీనివాస్ వరంగల్ జిల్లా ఆరోగ్యశాఖ ప్రోగ్రాం కళాకారులు వల్లందాస్ లక్ష్మణ్ గారలు పాల్గొన్నారు

# వడ్ల తరలింపులో వేగాన్ని పెంచాలి.



**సామజిక తెలంగాణ న్యూస్ మే 3 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా///**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టం పల్లి పరిధిలో గల ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మాట్లాడుతూ వడ్లను తరలించడంలో హమాలీలు ఆలస్యం చేయవద్దని హమాలీలతో మాట్లాడారు ఒకవైపు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందని తూకం వేసిన వడ్ల బస్తాలను వెంట వెంట రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు తెలిపారు లారీలు గోదాంకు వెళ్ళిన వెంటనే ఒక వ్యక్తిని పంపించి ట్రక్ షీట్ తీసుకోవాలని అన్నారు తూకంలో ఇలాంటి వ్యత్యాసం ఉండవద్దని ప్రభుత్వం ప్రకటించిన తూకానికే వడ్లను తూకం వేయాలన్నారు సుమారు వారం రోజుల వ్యవధిలో వడ్లను తూకం వేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని దీనికి రైతులు సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్య లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు చిన్ని బాబు గంట పందిళ్ళ శ్రీనివాస్ రైతులు మహిళా సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మానం.

**బషీర్ బాగ్, మే 03 (సామాజిక తెలంగాణ) :**

సమాజంలోని అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం ప్రజల్ని చైతన్యవంతులను చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న పత్రికలకు, పాత్రికేయులకు ప్రజలందరూ గుర్తించాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ ట్రిబనల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం బర్కత్ పురా లోని ఆయన కార్యాలయంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 30 సంవత్సరాల పైగా పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు జూలూరి రమేష్, గోరిగ రమేష్ లను ఈ సందర్భంగా జస్టిస్ వామన్ రావు ఘనంగా సత్కరించి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులను అందజేశారు. అనంతరం



ఆయన మాట్లాడుతూసమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే జర్నలిస్టులు అందరికీ శుభాకాంక్షలు అని జస్టిస్ జస్టిస్ హెూమన్ రావు తెలిపారు.తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత ఉపన్యాసం చేస్తూ గత 30 సంవత్సరాలకు పైగా వివిధ పత్రికలలో సీనియర్ జర్నలిస్టుగా పలు ప్రత్యేక కథనాలు, ప్రజల కోసం రాసి ప్రజల ఆదరాభిమానాలను పొందిన శ్రీ జూలూరి రమేష్, గొరిగే రమేష్ లకు ఈ ఏడాది సన్మానిస్తున్నట్టు తెలిపారు.పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు పత్రిక స్వేచ్ఛపై అవగాహన కల్పించడానికి ఈరోజు ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని ప్రపంచమంతా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఆరెకటిక సంఘం సీనియర్ నాయకుడు బి సూర్య ప్రముఖ సంఘ సేవకులు జి వేణుగోపాల్ తోపాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు జూలూరి రమేష్, గరిగే రమేష్ లకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్లారెడ్డిపేట మండల భారతీయ జనతా పార్టీ శాఖ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వరిధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు



**సామజిక తెలంగాణ న్యూస్ మే 3 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా /**

ఎల్లారెడ్డిపేట మండల భారతీయ జనతా పార్టీ శాఖ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఆరు కాలాలు కష్టపడి పండించిన రైతులు కుప్పల వద్ద పడికాపులు కాస్తూ ఎర్రటి ఎండలో కష్టాలు అనుభవిస్తున్నారు రైతు బాధలు తెలిసిన భారతీయ జనతా పార్టీ నాయకులు కేంద్రాలను సందర్శించి గత 20 రోజుల నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పూర్తిస్థాయిలో కొనుగోలు జరగడం లేదు అంతేకాకుండా గత కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 24 గంటల్లో రైతులకు డబ్బులు అకౌంట్ లో వాడతాయని చెప్పి 20 రోజుల క్రితం కాంట అయినటువంటి వరి ధాన్య రైతులకు డబ్బులు 24 రోజులైనా ఇప్పటి వరకు రాలేదు కొంతమంది రైతులకు ట్రక్ రసీదు రావడం లేదు కోరుట్ల పేట లో సన్న వడ్లు కొన్ని కేంద్రాలలో కాంటలు పూర్తి అయిన వడ్లు తరలించడం లేదు ఎర్రటి ఎండలు రైతుల కష్టాలు కాంగ్రెస్ స్థానిక నాయకులకు కనబడటం లేదా ప్రారంభానికి కొబ్బరికాయలు కొట్టి కొత్త మాటలు పలికిన కాంగ్రెస్ నాయకులు రైతు ప్రభుత్వమని మాట్లాడడం సిగ్గుచేటని ఏ ఒక్క సెంటెన్స్ లోనైనా ఏ ఒక్క రైతుకు డబ్బులు పడ్డ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని సవాలు విచ్చినాడు మీరు చర్చలకు సిద్ధమా అని పొన్నాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి మద్దుల బుగ్గారెడ్డి కోనేటి సాయన్న దాసరి గణేష్ ఉడుగుల యాదగిరి గూగుల్ ప్రదీప్ రెడ్డి వంగల రాజకుమార్ బొల్గం శ్రీనివాస్ గౌడ్ రామచంద్ర రెడ్డి మారవిన్ రంజిత్ ఇల్లెందుల శ్రీనివాసరెడ్డి నిమ్మల సత్యం పిట్ల శ్రీశైలం మిర్యాలకర్ర రవి తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ కులగనన చేపడతానని నిర్ణయం తీసుకోవడంపై మోడీకి పాలాభిషేకం చేసిన బీసీ సంఘం నాయకులు

**సూర్యాపేట ప్రతినిధి: మే 03, (సామాజిక తెలంగాణ)**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి బిబీసీలకు రావలసిన రిజర్వేషన్ల ను జనాభా దామాషా ప్రకారం వర్తింపజేయాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా జనగణన లో కులగణన కూడా చేస్తామని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞత భావంతో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా బీసీల తరఫున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తూ బీసీలంతా వారికి రుణపడి ఉంటారని అన్నారు. ప్రధాని మోడీ కులగణన నిర్ణయం తీసుకోవడం దేశంలో ఏ రాజకీయ పార్టీ ఘనత కాదని, గత 30, 40 సంవత్సరాల నుండి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని బీసీ సంఘాలన్నీ నిరంతరం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పోరాటాలు చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధర్నాలు, పార్లమెంటు ముట్టడిలు చేస్తూ జాతీయస్థాయిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్ని రాష్ట్రాల బీసీ సంఘం నాయకులతో కమిటీలు ఏర్పాటు చేసి జాతీయస్థాయిలో మేమెంతో మాకంత అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు, ధర్నాలు అనేకసార్లు ఢిల్లీ స్థాయిలో చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకున్న ఘనత శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ నాయకులదే అని అన్నారు. ఇప్పటివరకు 78 సంవత్సరాల భారత స్వాతంత్ర పాలనలో పాలకులు బీసీలను ఓట్లు వేసే యంత్రాలు లాగానే చూశారు కానీ బీసీల సంక్షేమాన్ని అభివృద్ధిని పట్టించుకోక పోగా ఉక్కు పాదంతో అన్చివేసినారనీ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఐక్యంతో ఉండి తమకు రావలసిన రిజర్వేషన్లు, చట్టసభల్లో, విద్యా ఉద్యోగాలలో, స్థానిక సంస్థలల్లో50% రిజర్వేషన్లు, బీసీల రాజ్యాధికారం వచ్చేవరకు నిరంతరం ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కంచుకొమ్ముల వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న యాదవ్, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, తన్నీరు వాసుదేవ్, కోడి లింగ యాదవ్, మమతపురం వెంకటేశ్వర్లు, ఎలగందుల వెంకటేశ్వర్లు, బంటు నాగేందర్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు, తండు కృష్ణ, శీలం శ్రీను, భరత్, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై ఓర్వలేకే అసత్య ఆరోపణలు కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్.

**కొనిజర్ల మే 3 సామాజిక తెలంగాణ.**

ప్రజా పాలనపై ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో కమిటీ ద్వారా ఇంటి ఎంపిక చేస్తున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అయిన బిఆర్ఎస్ బిజెపి వాళ్ళు ప్రజాపాలనను ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారు. పదేళ్ల పాలనలో అటు దేశంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారిచ్చిన వాగ్దానాలు మరిచి ఎన్నికల్లో మాత్రం హామీలను వాడుకుని వాటికి ఎగనామం పెట్టేసారని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మోడీ డబల్ బెడ్ రూమ్ పథకం కింద కెసిఆర్ ప్రజలకు ఈనాడు న్యాయం చేయలేదని మండిపడ్డారు. ఈనాడు ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరగటం వారికి ఏమాత్రం మింగుడు పట్టడం లేదని, అలా ఓర్వలేక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియలో అవక తవకలు జరుగుతున్నాయని ప్రజలను మభ్యపెట్టి వారిని మోసం చేయటానికి చూస్తున్నారని అన్నారు. ఎలాంటి అవకతవకులు



లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకి వాటి ఫలాలు అందుతాయని మా నాయకులు కార్యకర్తలు అందరూ ఎలాంటి తప్పులు చేయారని, ఇ లాంటి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని ప్రతిపక్ష పార్టీలు అయినటువంటి బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులకి కార్యకర్తలకు దీటుగా హెచ్చరించారు.

సామాజిక తెలంగాణ

మే 4,ఆదివారం 2025

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు

**-నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా ప్రతిష్ట చర్యలు...**

**-లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి...**

**-కొల్చారం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్...**



**మెదక్/పాపన్నపేట/సామాజిక తెలంగాణ: మే-03**

నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా ప్రతిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ పేర్కొన్నారు క్షేత్రస్థాయి పర్యటనలో ంగా శనివారం కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పాత్రను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరం ఉండి ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వా లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు, ఈ మేరకు లక్ష్యాల వారిగా నిర్దేశించుకుని అర్హుల ఎంపికను వేగవంతం చేసి త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో ఎక్కడ కూడా ఎటువంటి పొరపాటున తావు లేకుండా క్షేత్రస్థాయిలో సచావుగా సర్వే చేయాలని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు సర్వే చేసిన వివరాల పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలన్నారు పరిశీలన చేసే క్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేయడం జరుగుతుందని ఏదైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు గ్రామాల వారిగా పరిశీలించిన పూర్తి కాగానే మొదటి విడతలో ఎంపిక చేసిన అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలోని నోటీసు పోటీలో ప్రదర్శించాలని వెల్లడించారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగాహన కనిపించాలని లబ్ధిదారులకు విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె దావఖానలకు తాళం....

**-సమయపాలన పాటించని పల్లె దావఖాన వైద్య సిబ్బంది...**






**చింతపల్లి మే 03(సామాజిక తెలంగాణ)**

గ్రామీణులకు వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసింది. విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో చాలా పల్లెల్లోని దవాఖానాలు అలంకార ప్రాయంగా మారాయి. చింతపల్లి మండలం విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోలేపల్లి రాంనగర్, పల్లె దవాఖానా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. శనివారం మధ్యాహ్నాం 12 గంటల ప్రాంతంలో కుర్మపల్లి, పోలేపల్లి రాంనగర్ పల్లె దవఖానాలు తాళం వేసి దర్శనమిచ్చాయి.... కుర్మేడ్ ఏఎన్ఎం వీటి నగర్ ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో లేకపోగా వీటి నగర్ కేంద్రంలో ఓపీలు రాయడానికి వెళ్తున్నాను చెప్పి అధికారులను సైతం బోల్తా కొట్టి తన సొంత అవసరాలు నిమిత్తం వెళ్లడం గమనార్హం,పల్లె దవఖానాల్లో సమయ పాలనా పాటించడం లేదనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి..గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టి . సరిపడా వైద్య సిబ్బంది, సౌకర్యాలు, వసతులు కల్పించిన ప్రజలకు వైద్య సేవలు అందని ద్రాక్షగానే మారాయి.ఎండ కాలంలో వడ దెబ్బలు తగలకుండా ప్రజలకు జాగ్రత్త తీసుకోవాలని చెప్పి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు ఇచ్చే వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. పోలేపల్లి రామ్ నగర్ పల్లె దావఖనలో అసలు వైద్యులు లేక పోవడంతో మూసిన తలుపులు తెరవడం లేదు. దీంతో పల్లె ప్రజలు చిన్నపాటి జ్వరం, అస్వస్థతలకు విటి నగర్ ఆసుపత్రికి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.హైదరాబాద్ మహా నగరం నుండి రాకపోకలు ఉండడంతో వారానికి ఒకటి రెండు సార్లు ఏఎన్ఎం, వస్తు పోతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇట్టి విషయం పై వీటి నగర్ ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ను వివరణ కోరగా కుర్మపల్లి ఏ ఎన్ ఎం ఔట్ రీచ్ సెషన్ లో ఉన్నట్టు తెలిపారు. ఆశ వర్కర్లు పల్లె దావఖనలో ఉండాలి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలి విధులకు సక్రమంగా హాజరుకాని వైద్య సిబ్బంది పట్ల కఠినంగావ్యవరిస్తాం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు..

# ఉదయగిరి శీనన్న ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**




**భువనగిరి,మే 3సామాజిక తెలంగాణ**

ఉదయగిరి శీనన్న ఆశయ సాధన కోసం విద్యార్థి యువకులు కృషి చేయాలని, శీనన్న అడుగుజాడల్లో నడవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ గారు పిలుపు నిచ్చారు.శనివారం రోజున, భువనగిరి లోని సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఉదయగిరి శీనన్న 13వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా శీనన్న చిత్ర పటానికి,పూలమాలలు వేసి నివాళువర్తించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కామ్రేడ్ ఉదయగిరి శీనన్న భువనగిరి ప్రాంతంలో సిపిఎం పార్టీలో అనేక ఉద్యమాలు నిర్వహించారు శీనన్న ఈ భువనగిరి పట్టణంలో ఎస్ఎఫ్ఐ లో కీలకమైన పాత్ర వహించి , ఎస్ఎఫ్ఐ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు, ఎస్ఎఫ్ఐ నిలబెట్టడంలో సహాయశక్తులు కృషి చేయడం జరిగింది అదేవిధంగా పట్టణ సమస్యలపై అనేక కార్య క్రమాలు నిర్వహించడం జరిగింది.పట్టణంలో సిపిఎం పార్టీని నిర్మించడంలో కీలక పాత్ర వహించారు. శ్రీనన్న ఐలు సేవలందించారు,ఆయన మరణం భువనగిరి పట్టణానికి తీరని లోటు కావున శీనన్న యొక్క,స్ఫూర్తిని తీసుకొని ఈ తరం విద్యార్థి యువకులు ప్రభుత్వ అవలంబిస్తున్న విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు, ఆయన మరణం ఇప్పటికీ పట్టణ కమిటీకి తీరని లోటు అని,శీనన్న ఆశ సాధన కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు,ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు గద్దె నరసన్న, జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, జిట్టా ధనాప్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉదయగిరి జగదీష్ మధుమోహన్,ఉదయగిరి రాజశేఖర్,ఉదయగిరి,ఆకాష్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## కొండారపు వీర సైదులు సతీమణి పార్థివ దేహానికి నివాళులు...

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



**మిర్యాలగూడ ప్రతినిధి// మే 3:(సామాజిక తెలంగాణ):-**

దామరచర్ల గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ కొండారపు వీర సైదులు సతీమణి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందారు. ఆవిషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు దామరచర్లకు చేరుకొని వీర సైదులు సతీమణి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కందుల నాగిరెడ్డి, గుగులోతు వీరబాబు నాయక్, ఆపద్బంధు ఫౌండర్ షేక్ రఫీ బాయ్, విష్ణు, అనిల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీర సైదులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సహృదయ అనాధ ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయ సేవ అధికార సంస్థ

**యాదాద్రి జిల్లా కార్యదర్శి జడ్జ్.మాధవి లత**



**భువనగిరి,మే 3సామాజిక తెలంగాణ**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వి.మాధవిలత రాయిగిరిలోని సహృదయ వయో వృద్ధులఆశ్రమాన్ని సందర్శించి,ఆశ్రమములో ఆశ్రయం,పొందుతున్నవారితో ముఖాముఖి జరిపి ఆశ్రమంలో వారికి,కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకొని నిర్వాహ కులకు తగిన సూచనలు చేసారు,కార్య క్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య వైద్యులు డా.ప్రీతి స్వరూప్ ఆశ్రయం పొందు తున్న వారిని పరిశీలించి,సత్వర వైద్య చికిత్స అవసరమని,దీనికై నిర్వాహకులు ప్రభుత్వ వైద్యశాల,ద్వారా చికిత్స అందేటట్లు చర్యలు తీసుకో వాలని తెలిపారు.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్ న్యాయ సహాయం కావాల్సిన,వారు 15100 ద్వారా ఉచిత సలహా,న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, వృద్దులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవం





**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 3**

చౌటుప్పల్ మండలంలో చిరు వ్యాపారుల సంఘం ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్ పాల్గొని కేక్ కట్ చేసి గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బెడ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వివిధ పరిశ్రమలలో ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం కార్మికులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.లేనియెడల ఈ ప్రాంతంలో ఐఎన్టీయూసీ ఎప్పుడు కార్మికులకు అండగానే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, ఐ ఎన్ టి సి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యల గణేష్ కూమర్, చిరు వ్యాపారుల సంఘం ఐఎన్టీయూసీ అధ్యక్షులు బోదుల యాదగిరి,పెయింటింగ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బండమీది ఎల్లయ్య, బోయ మల్లేష్, సాతిర్ రమేష్ బాబు, బోయ సతీష్, లు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి కల్లాలలో
# సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన రైతులు.

**-సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్.**

**-జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ.**



**కొనిజర్ల మే 3 సామాజిక తెలంగాణ.** గతవారం పది రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసిన రైతులు చివర ఇబ్బందులకు గురి అవుతున్నారని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సిపిఎం మద్దతుతో పెద్ద మునగాల వరి ధాన్యం రైతులు కల్లాలలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం బృందం పెద్దమనగాల గ్రామంలో పర్యటించి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రేమ పేరుతో రైతుల నుంచి మిల్లర్లు నిలువునా ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వం అధికారులు సహకారంతోనే దోపిడీ చేస్తున్నారని, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల కుటుంబరావు లు విమర్శించారు. తగిన స్థాయిలో ఫేమస్ శాతం ఉన్న గన్ని బస్తాలు సకాలంలో ఇవ్వకుండా కాటా వేసిన బస్తాలను లారీలలో పంపకుండా కాలయాపన చేస్తున్నారని, దీనివల్ల అకాల వర్షంతో రైతులు ధాన్యం తడిసి పోతుందని ఆందోళనలో ఉన్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రం సమస్యలను ఐకెపి మండల అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా నాయకులు సమస్యలను తీసుకువెళ్లారు. ప్రభుత్వ విధివిధానాల ప్రకారమే రైతుల ధాన్యం కోత లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొప్పుల కృష్ణయ్య, మంగ చెన్నారావు జోన బోయిన అంజయ్య చింతల నిప్పు నరసింహారావు చెరుకుమల్ల మోహన్ రావు సిపిఐ మండల నాయకులు అర్చన శ్రీనివాస్ రావు, గోపవరం సొసైటీ డైరెక్టర్ పాపగంటి సుదర్శన్ రావు రైతులు పసుపులేటి శ్రీనివాస్ రావు రాములు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం విడనాడాలి





**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం డిమాండ్.**

**కొనిజర్ల మే 3 సామాజిక తెలంగాణ.** కొనిజర్ల మండలంలో గుబ్బగుర్తి మల్లుపల్లి గ్రామాలలో రైతుల ధాన్యాలు కలాల వద్దకి పోయి రైతులతో మాట్లాడి రైతులు పడుతున్న బాధలు తెలుసుకున్నారు. ఒక రైతు తమధాన్యాన్ని వద్దను ప్రభుత్వం కొనక ప్రవేట్ వాళ్లకు ధర తగ్గించి అడ్డంగా అమ్ముకోవాల్సిన పరిస్థితి వ్యాపరించిందని రైతుల తమ దృష్టికి తీసుకువచ్చారని, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంత వెయ్యకముందు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చిందని ఇచ్చిన ప్రకారంగా ప్రభుత్వం కొనడం లేదని పేర్కొన్నారు. మండలంలో ఇంకా సగం వడ్లు అమ్ముకునే పరిస్థితి రైతులు వద్ద ఉన్నాయని పలు గ్రామాలలో రైతులతో ముఖాముఖి వడ్ల కల్లాల వద్ద రైతులు మా తోటి వడ్ల మిల్లర్లు వద్దకు పోయి జగన్ అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం ఏమో ఎన్ని వడ్లయినా ప్రభుత్వమే ఉంటుంది 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి మాటలతోటే సరిపెడుతుంది. రైతులను ప్రభుత్వం మాయ చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద వడ్లు కాట వేయటానికి గన్ని సంచులు ఉండవు. గన్ని సంచులు ఉంటే లారీలు ఉండవు. లారీలు ఉంటే హమాలీలు ఉండరు. ఇవన్నీ సమకూర్చేసరికి వర్షాల్లో వడ్లు కొట్టుకొని పోయి నీళ్ల పాలు అవుతున్నాయని పేర్కొన్నారు. రేయ్ అనకా పగలనకా ఎండల్లో వానల్లో తిని తినక అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తే నోటికాడికి వచ్చేసరికి పంట మొత్తం వానపాలు నేలపాలు అవుతున్నాయని మబ్బు పట్టి వర్షం వచ్చిన ఎన్నుల్లో వణుకు పుడుతుందని వాన ఏ రాత్రి వస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నామని తెలియ చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామ శాతంతో సంబంధం లేకుండా వర్గాన్ని కొనాలని పేర్కొన్నారు మరోవైపు తీవ్రమైన ఎండలు మరోవైపు రాత్రి వర్షాల కోటి రైతులు తీవ్రమైన ఒత్తిడికి గురి అవుతున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంఘం మండల కార్యదర్శి పటాన్ ఖాసీంఖాన్, చల్లా ఉపేందర్ రైతులు చింతల వెంకన్న చింతల నరసింహ, బానోత్ బీమా తదితరులు పాల్గొన్నారు.

## ఐజ పట్టణం లో పుష్కల్ ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ అవుట్ లెట్ ప్రారంభించిన

**శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీ సీఈవో కే నరసింహారావు**






**సామాజిక తెలంగాణ పత్రిక మే 3:** జోగులాంబ జిల్లా అయిజ పట్టణం నందు శనివారం 03.05 .2025 నాడు శివశక్తి ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ నరసింహారావు ప్రారంబిచడంజరిగింది. శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీ స్ గత 29 సం"రాలు గా నాణ్యమైన సేంద్రియ , జీవన ఎరువులు,ఆగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ శివశక్తి గ్రూప్ ఐజ టౌన్ నందు పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించుటకు ముఖ్య ఉద్దేశం.ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయం పై ఎంతో శ్రద్ధ ఉందని కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని ఈ ప్రాంత రైతులు చాల అభ్యుదయంగాను నూతన టెక్నాలజీ అవలంభించుటలో ముందు ఉంటారని ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని అలాగే ఈ సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తానమని శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ సీఈఓ కే నరసింహారావు తెలిపారు

## బిజెపి పార్టీ నల్లగొండ మండల అధ్యక్షులు గా ఎన్నిక

**బోగరి అనిల్ కుమార్**



**నల్గొండ బ్యూరో //మే 3:(సామాజిక తెలంగాణ):-** బీజేపీ పార్టీ నల్లగొండ మండల అధ్యక్షులుగా మండలంలోని మేళ్ల దుప్పలపల్లి గ్రామానికి చెందిన బోగరి అనిల్ కుమార్ ని మూడవ సారి నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న అనిల్ కుమార్ గతంలో బీజేపీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, బీజేవైఎం నల్లగొండ మండల అధ్యక్షులుగా, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, మాజ్దూర్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గా, బీజేపీ నల్లగొండ మండల అధ్యక్షులుగా, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గా బీజేపీ మండల అధ్యక్షులుగా కొనసాగుతు తిరిగి మూడవ సారి బీజేపీ పార్టీ నల్లగొండ మండల అధ్యక్షులుగా నియమించారు. బీజేపీ నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి నియమాకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధగాని శ్రీనివాస్ గౌడ్, గోలి మధుసూదన్ రెడ్డి, విరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజు యాదవ్ వారి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని కార్యకర్తలందరిని కలుపుకొని రాష్ట్ర జిల్లా నాయకుల సహకారంతో బూతు స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తానని రాబోయే స్థానిక ఎన్నికలలో అత్యధిక స్థానాలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని అన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**మే 3 ఎస్ ఆర్ నగర్ సామాజిక తెలంగాణ** అమీర్ పేట డివిజన్ లోని ఎస్ ఆర్ నగర్ లో గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ఆలయ 30 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డు కుమార్, ఈవో నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, గుడిగె శ్రీనివాస్ యాదవ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పాండు నాయక్




**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (3):** గోపాల్ పేట్ నూతన తహసీల్దారుగా పాండు నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ తహసీల్దారుగా పనిచేసిన తిలక్ రెడ్డి ఇక్కడే డిప్యూటీ తాహసిల్దార్ గా కొనసాగనున్నారు వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో ఎఫ్ సెక్షన్ లో సూపర్డెంట్ గా పనిచేసిన పాండు నాయక్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తిలక్ రెడ్డి .. పాండు నాయక్ కి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన తాహసిల్దార్ పాండు నాయక్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న

**-ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**





**మక్తల్ :03 మే :సామాజిక తెలంగాణ:** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం టైరోడు చెక్ పోస్ట్ వద్ద శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి గారు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా పంచలోహ విగ్రహాలకు పాలాభిషేకం చేసిన గౌరవ ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు గౌరవ ఎమ్మెల్యే గారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజప్ప గౌడ్, రవికుమార్, కున్ని నాగేందర్, హనుమంతు, నాగేశ్వరరావు, విజయ్ గౌడ్ ,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు & కార్యకర్తలు అభిమానులు & భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**మహేశ్వరం విద్యుత్ చక్రపాణి**



**మహేశ్వరం మే, 3, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** నేడు మండల పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మహేశ్వరం విద్యుత్ ఎఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 33 కెవి ప్యాబ్ సిటీ సబ్ స్టేషన్ లో అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు . ఆ కారణంగా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తుక్కుగూడ ప్యాక్ సిటీ లో ఉన్న అన్ని పరిశ్రమలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

సామాజిక తెలంగాణ

మే 4,ఆదివారం 2025

# నీలగిరి పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న సుజిత్ రావు

## ముత్యంపేటలో జాతర సందడి





**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో నీలగిరి పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సుజిత్ రావు అమ్మవారి ఆశీస్సులతో సమాజంలో శాంతి, సమృద్ధి చేకూరాలి" అని ఆకాంక్షించారు. ఆయనతో పాటు జాతరలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కుటుంబ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, రాష్ట్ర సేవాదళ్ ప్రతినిధి అందె మారుతీ, మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం, మెట్‌పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబ్ పాషా, యువత నాయకులు వెంకటగిరి మరియు నల్లూరి సాగర్, అమ్ముల పవన్, గోపిడి నరేష్, మిట్టపెల్లి మహేష్, దామ రాజేష్ శ్రీకాంత్ ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ వీడీసీ ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై జాతర వేడుకలను ఓ పండుగల జరుపుకున్నారు

# తెల్లూరి వెంకటేశ్వరరావు మృతి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్లశ్రీనివాస్ రావు.



**కొనిజర్ల మే 3 సామాజిక తెలంగాణ.**
కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు వారి ఇంటికి వెళ్లి భౌతికాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం ఎంతగానో గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం పని చేశారని, గ్రామంలో ఉన్న వారందరినీ చిన్న పెద్దలు అందరిని కలుపుకొని పోయే వారిని, అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోగుల శ్రీనివాసరావు పసంగులపాటి శ్రీనివాసరావు అనుమలు శ్రీనివాసరావు జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో గుడిసే లేదు, కానీ ఇందిరమ్మ ఇంటికి అర్హత లేదు.






**మాడ్గులపల్లి/ నల్గొండ/ మే 3:(సామాజిక తెలంగాణ):-**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో బండి సైదమ్మ - భిక్షం దంపతులు గత 18 సంవత్సరాలుగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఆమె కుటుంబం కొన్ని ఏళ్లుగా తమ తల్లి దగ్గరనే నివాసం ఉంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు వస్తదనే ఉద్దేశంతో విరు కుంటన్నర భూమిని కొనుగోలు చేసినారు. ఇందిరమ్మ ఇల్లు వస్తదని గంపేడు ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో వారికీ ఇల్లు సాంక్షన్ కాకపోవడంతో ఎంతో నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. ఇందిరమ్మ ఇంటి కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారు. అయినా సరే ఇందిరమ్మ ఇండ్ల కమిటీ వీరిని గుర్తించలేదు ఇందిరమ్మ కమిటీ ఎలిజిబుల్ లిస్టులో వీరి పేరు లేదు. ఈ యొక్క ప్రభుత్వం పేదవారికి ఇల్లు ఇస్తామని చెప్పి ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నా అని ఇందిరమ్మ కమిటీ వారు గుర్తించకపోవడం నాకెంతో ఆవేదనని కలిగించిందని అన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతి పై పూర్తి గా న్యాయవిచరణ జరపాలి.

**-ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేని బద్నామ్ చేస్తే తాటతీస్తాం.**
**-వారి వెనక ఎంత పెద్ద వాళ్ళు ఉన్న వదిలేది లేదు,దోషులను కఠినంగా శిక్షించాలి**
**-కొంతమంది జర్నలిస్టు ముసుగులో డబుల్ బెడ్రూంలో భారీగా వసూళ్లు**
**-నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం.**



**మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మే 3 (సామాజిక తెలంగాణ):**
చిన్నగూడూరు మండల కేంద్రంలో దాశరథి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ఇండ్లు విషయంపై విలేకరుల సమావేశం శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్యం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని నాగేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయం లో చిన్నగూడూరు మండలనికి చెందిన కొంతమంది జర్నలిస్ట్ ముసుగులో నిరుపేదల నుండి భారీగా సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేశారని ప్రజలు చర్చించుకుంటారు. అది వాస్తవ అవాస్తవ డబ్బులు తీసుకునే క్రమంలో వీడియోలు ఉన్నాయ్ ఆ వీడియోలు కూడా బయట పెట్టాలి . ఆ విషయం పూర్తిగా న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి. వారి వెనక ఎంత పెద్దవాళ్ళు ఉన్నా వాళ్లని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పార్టీ పేరు చెప్పి భారీగా డబ్బులు వసూలు చేసి ఇటు పార్టీని,అటు ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేని బద్నాము చేస్తున్నరు. మా ఎమ్మెల్యే విప్ డాక్టర్ రామచంద్రనాయక్ నియోజకవర్గ అభివృద్ధి చేయడమే వారి లక్ష్యం అవినీతిని అంతం చేయడమే వారి కోరిక అంత మంచి ఎమ్మెల్యేని బద్నాము చేయాలని చూస్తే ఒక్కొక్కడి తాట తీస్తాం. మచ్చలేని మా నాయకుడు. ఖబర్దార్ మండల కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకుండేది లేదు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు విషయంలో తప్పు చేసినవారిని ఎవరిని వదల పెట్టం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని వసుళ్ళకు పాల్పడితే ఎవరైనా అడుగుతే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వాలని వారు తెలిపారు. నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు ఇస్తాం. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల బిక్షపతి, గంగరబోయిన శ్రీనివాస్, గాడిపల్లి, అనిల్ కొత్త శేఖర్, జహంగీర్ ఫాష, దాసరి శ్రీనివాస్, కంచనపల్లి వెంకన్న, గంగాధర్ ఉప్పలయ్య, రఫీ, గుండ్ల నిరంజన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బోలుబండ కతలప్ప పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్: 03 మే :సామాజిక తెలంగాణ:**
మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం పాతర్ చెడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ బోలు బండ కథలప్ప గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీ హరి గారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ కథలప్ప లాంటి కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోవడం చాలా దురదృష్టకరమని ఇది పార్టీకి తీరని లోటు మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కథలప్ప గారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జి లక్ష్మారెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి రాయికోడు ఆనంద్, శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ సంజీవరెడ్డి, ఆంజనేయ రెడ్డి, మహేష్ కుమార్, శ్రీనివాస్ చారి, వెంకటేష్ & తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న విగ్ర ఆవిష్కరణకు వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## ఇరగ దిండ్ల కృష్ణ



**దేవరకొండ, సామాజిక తెలంగాణ మే 3**
దేవరకొండ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ శనివారం ప్రెస్ నోట్లో విడుదల కార్యక్రమంలో మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన తొలి స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణకు వడ్డెర కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కృష్ణ అన్నారు. విగ్రహావిష్కరణ సూర్యాపేట జిల్లా కోదాడలో విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమారి రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి మాజీ ఎమ్మెల్యేలు బొ ల్లం మల్లయ్య యాదవ్ వేనేపల్లి చందర్రావు వడ్డెర ఎంపీసీ చైర్మన్ రాములు వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేశం పాల్గొంటున్నందున దేవరకొండ నియోజకవర్గం మండలాల నుండి వడ్డెర కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ పిలుపునిచ్చారు.

# గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్





**సామాజిక తెలంగాణ మే 3 ఎస్ టెన్ డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**
దేవరకొండపై చర్య తీసుకోవాలి!26-04-2025న జరిగిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలు గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. "500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా కొట్టుకున్నారు" అనే వ్యాఖ్యలతో పాటు, ఉగ్రవాదులతో పోల్చేలా మాట్లాడటం అసహ్యకరమైనది, హేయమైనది. ఈ వ్యాఖ్యలు SC/ST అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షార్హమైనవి. గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున కొండమల్లెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది...

# సంఘటిత ఉద్యమాలతోనే కార్మిక హక్కులు సాధించబడతాయి.

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.





**మహబూబాబాద్ జిల్లా కురవి మే 3 (సామాజిక తెలంగాణ):**
ప్రభుత్వాలు తమ నియంతృత్వ ధోరణితో కాలరాసిన హక్కులను మే డే స్ఫూర్తితో సంఘటిత ఉద్యమాలను కొనసాగించి తమ హక్కులను సాధించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాలలో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో తట్టుపల్లి గ్రామంలో దొంతు రామ్మూర్తి అరుణ పతాకాన్ని ఎదురవేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వలన సంపద కేవలం కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కావడం వల్ల మునుపెన్నడూ... లేని విధంగా అసమానతలు పెరిగిపోయి నిరుద్యోగం, పేదరికం ,ఆకలి, ఆనారోగ్యం తీవ్రమయ్యాయని అన్నారు. సోషల్ మీడియాను తమ అవకాశవాద రాజకీయాలకు పెద్ద ఎత్తున వాడుకుని ప్రజలలో అనవసర భ్రమలు పెంచుతూ విద్వేష రాజకీయాలతో తమ పాలనను సుదీర్ఘంగా కొనసాగించడానికి బిజెపి ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు ఐక్యంగా ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ ,బుడమ వెంకన్న, దొంతు సావిత్ర రవి, షేక్ గఫార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

# రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.

**-ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ధాన్యం రైతుల అగచాట్లు తీరటం లేదు.**



**ఖమ్మం మే 3 సామాజిక తెలంగాణ.**
ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ధాన్యం రైతుల అగచాట్లు తీరటం లేదు అని రబీ సీజన్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు . తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అన్నారుగూడెం నరసింహారావుపేట గోపాలరావుపేట గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గడిచిన 20 రోజుల నుంచి ధాన్యం రాశులు పోసి కొనుగోలు కోసం రైతు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు సరఫరా చేయకపోవడంతో కాటాలు వేయటం లేదని కాటలు వేయాలంటే గన్ని సంచులు అవసరమైన మేరకు రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో రైతులు ఉదయం 10 గంటల వరకు దాన్ని ఆరబెట్టి సాయంత్రం మూడు గంటల నుంచి రాశులు పోగు వేయడం వర్షం కుదరవకుండా పట్టాలు కప్పటం నిత్యాకుత్యం అయింది అని అన్నారు. పగలు తీవ్ర ఎండలు రాత్రి ఉరుములు మెరుపులు గాలి దుమ్ము వర్షంతో రైతులు అగచాట్లు పడుతున్నారని, మరోవైపు మిల్లర్లు ఇదే అవకాశం గా పెంటాలకు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కటింగ్ పెట్టడం జరుగుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వందలాది కల్లాలలో లక్షల క్వింటాల ధాన్యం వర్షాలకు తడిసి రైతు నష్టపోయే పరిస్థితి ఉందని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తమ బాధ్యతగా భావించి ధాన్యం రైతులకు నష్టం జరగకుండా యుద్ధ ప్రతిపాదన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన రైతు సంఘం ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు మోహన్ రావు మహిళా రైతు జిల్లా కో- కన్వీనర్ బొంతు సమత, పేరసాని వెంకటేశ్వరరావు పులి వెంకట నరసయ్య, కృష్ణయ్య చీకటి వెంకటేశ్వరరావు కృష్ణ రాజేష్ మహిళా రైతుల పాల్గొన్నారు. జిల్లా అధికారులు దృష్టికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతుల సమస్యలు ఫోన్ ద్వారా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వివరించారు. గన్ని సంచులు సరఫరా చేసి కాటాలు సకాలంలో అయ్యే విధంగా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

**-ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం**
**-డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు..**



**చండూర్, మే,03(సమాజిక తెలంగాణ):**
రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థలు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు తన కుటుంబ సభ్యులతో కలిసి 17వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కోడి ప్రీతి, కోడి శృతి, జెల్ల వివేక్, జెల్ల ధీరజ్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది:ఎమ్మెల్యే బాల నాయక్





**దేవరకొండ, సామాజిక తెలంగాణ మే 3**
దేవరకొండ పట్టణం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్ శనివారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దర్తీ ఆ బా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ఈ పథకం దేశవ్యాప్తంగా గిరిజన గ్రామాల సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం తీసుకువచ్చిన సమగ్ర ప్రణాళిక నీ ఎమ్మెల్యే అన్నారు. రూ. 79,156 కోట్ల, బడ్జెట్తో 17 మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో 25 రంగాల లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. దేవరకొండ నియోజకవర్గం లో ఈ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేకంగా గిరిజన గ్రామాలలో రోడ్లు మినీ వాటర్ సప్లై ప్రాజెక్టులు విద్యుత్ కనెక్షన్లు వంటి మౌలిక సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానాలు మొబైల్ హెల్త్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచకోవడం జరుగుతుందని, గిరిజన విద్యార్థులకు హాస్టల్లో మే రుగుదల మోడల్ స్కూల్లో డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కల్పించడం నైపుణ్యం శిక్షణ కేంద్రాల ద్వారా యువత ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన చెంచు తెగల అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన చేయాలని ఆత్మ నిబ్బర్ గ్రామాలు నిర్మించేందుకు గిరిజన మహిళల స్వయం సహాయక సంఘాలకు మద్దతు ఇవ్వాలని పర్యావరణ అనుకూలంగా అభివృద్ధి చేపట్టి గిరిజనుల సాంస్కృతిక విలువలను పరిరక్షించాలని, ఈ పథకం ద్వారా దేవరకొండ నియోజకవర్గం లోని గిరిజన సమాజాన్ని ఆర్థికంగా సామాజికంగా ముందుకు తీసుకువచ్చేందుకు అవకాశాలు ఏర్పడతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా అధికార యంత్రాంగం ఈ పథకం అమలులో బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ రాజకుమార్ ఆర్డిఓ రమణారెడ్డి డి టి డి ఓ చత్రు నాయక్ ఏ టి డి ఓ శ్రీనివాస్ దేవరకొండ ఎంపీడీవో ఎస్ డి డ్యానియల్ వివిధ మండల స్థాయి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆర్ ముత్యం రెడ్డికి నివాళులు అర్పించిన నేతలు



**సామాజిక తెలంగాణలో చిన్న శంకరంపేట మే 3**
రామాయంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రాజయ్యగారి ముత్యం రెడ్డి నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన కామారం గ్రామంలో పలువురు నాయకులు నివాళులు అర్పించారు,శనివారం కామారం గ్రామంలోని ముత్యం రెడ్డి విగ్రహానికి శంకరంపేట సొసైటీ చైర్మెన్ రాజయ్యగారి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పలువురు నేతలు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ చైర్మెన్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్సీ గా రామాయంపేట మాజీ ఎమ్మెల్యేగా సమితి అధ్యక్షులు గా మెదక్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తదితర పదవులు చేపట్టి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజా సేవతో ఉమ్మడి మెదక్ జిల్లా లో నిజాయితీ కలిగిన నేతగా గుర్తింపు పొందారాని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కే శ్రీమాన్ రెడ్డి, యల్ రామకిష్టయ్య, బి ఆర్ ఎస్ నాయకులు కే లక్ష్మారెడ్డి,మాజీ ఎ ఎం సి వైస్ చైర్మన్ పాపయ్యగారి రాజిరెడ్డి,కామారం మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్,ఆర్ వెంకటరెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు బండ్ల రాములు గడిల సత్యం తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మే 5 నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు




**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (3):**
ఈనెల 5 నుండి 13 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తాహసిల్దార్ పాండు నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు ఉన్నవారు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాల వారిగా 5 తేదీన జయన్న తిరుమలాపురం, చెన్నూరు,6 న మున్ననూరు, తాడిపర్తి, 7 న చాకల్ పల్లి, 7, 8 న పోలికపహాడ్, 8,9 తేదీన ఏదుట్ల,12,13 న బుద్ధారం, గోపాల్ పేట్ లో సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# జైల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సుంతి ఆపరేషన్ క్యాంపు




**భువనగిరి,మే 3సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర లో గలఉర్దూ మీడియం,స్కూల్లో నేడు 4/05/2025 ఆదివారం నాడు ఉదయం,9 గంటల నుండి మధ్యాహ్నం,3 గంటల వరకు జలీల్ పురా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సున్తీ ఆపరేషన్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి పత్రిక ప్రకటన ద్వారా తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,భువనగిరి పట్టణంలో చిన్నపిల్లల కొరకు సున్తీ ఆపరేషన్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క ఉచిత సున్తీ ఆపరేషన్ క్యాంప్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమం లో సుజావద్దీన్, ముస్తాక్ అహ్మద్ ఘఫ్ఫార్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# వీరకోటి రెడ్డి నివాసానికి వచ్చిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి శాలువాతో సన్మానం



**మిర్యాలగూడ ప్రతినిధి// మే 3:(సామాజిక తెలంగాణ):-**
ఈ రోజు దామరచర్ల మండల కేంద్రం లోని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి నివాసాని కి విచ్చేసిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ని మర్యదపూర్వకంగా స్వాగత పలికరు అనంతరం ఎమ్మెల్సీ కి శాలువా తో వీరకోటి రెడ్డి ని సన్మానించడం జరిగింది. పెద్దల సభకు వెళుతున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా వారి రాజకీయ సుధీర్ఘ కాల స్నేహా భావని గుర్తులను గుర్తు చేసుకున్నారు. మృద స్వభావి, స్నేహశీలి శంకర్ నాయక్ కష్టానికి ఫలితం దక్కినందుకు సంతోషంగా ఉందని అన్నారు. మాజీ మంత్రి కుందూరి జానా రెడ్డి తో ఫోన్లో సంభాషించి శంకర్ నాయక్ ను ఎమ్మెల్సీ చేసినందుకు వీరకోటి రెడ్డి అతనికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, గాజుల శ్రీనివాస్, కందుల నాగిరెడ్డి, పగిడి జీడయ్య యాదవ్, ఘనీషాహిద్, రఫీభాయ్, తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు పంట నష్టం జరిగిన రైతులు ఆందోళన చెందవద్దు

**రావుల విద్యాసాగర్, మునుగోడు డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్**



**నాంపల్లి మే 03(సమాజిక తెలంగాణ**
నాంపల్లి మండలంలోని మల్లపురాజుపల్లి, పసునూరు, తుంగపాటి గౌరారం, తిరుమలగిరి, వడ్డేపల్లి, ముష్టిపల్లి గ్రామ శివారుల్లో నిన్న సాయంత్రం వచ్చిన వాడగండ్ల వాన, భారీ వర్షం కారణంగా దొండకాయ తోటలు సుమారు 300 ఎకరాలు, నిమ్మ తోటలు 30 ఎకరాలు, మామిడి 10 ఎకరాలు, దోస 10 ఎకరాలు , మునగ 5 ఎకరాలు ఇతర కూరగాయలు సుమారు 10 ఎకరాలు మరియు వరి 20 ఎకరాల మేర నష్టం జరిగింది అని ప్రాథమిక అంచనా వేసి జిల్లా కార్యాలయం కు నివేదిక పంపారు, ఈ నష్ట పోయిన రైతులు తమ పాసుపుస్తకం, ఏ సర్వే నెంబర్ లో, ఏ పంట ఎంత నష్ట పోయారో వాటి వివరాలు ఎఈఓ ల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు, ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమం లో మునుగోడు నియోజకవర్గం హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యా సాగర్ తుంగపాటి గౌరారం క్లస్టర్ ఎఈఓ .జగన్ , వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర అలంకరణ



**(సామాజిక తెలంగాణ) మే 3**

కార్యక్రమంలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్ గారులిబి బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి జన్నారం మండల BRS పార్టీ ఉపాధ్యక్షులు సంతోష్ గారి కుమార్తె పుట్టు పంచల కార్యక్రమం జన్నారం లోని జ్యోతి గార్డెన్ లో జరగగా BRS పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు నిహారిక



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బోడుమెట్పల్లి గ్రామానికి చెందిన తంపులూరు కృష్ణ వినోద దంపతుల కుమార్తె నిహారిక 8వ పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు నిహారిక తమ్ముడు గౌతం విహారికకు శుభాకాంక్షలు తెలిపారు, ఇలాంటి పుట్టినరోజు ఇంకా ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాన్ని ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామని కృష్ణ వినోద దంపతులు తెలిపారు,

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తాం: జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి.

**సామాజిక తెలంగాణ న్యూస్ సంగారెడ్డి:**



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీజీ సీడ్స్ విత్తన పోస్టర్లను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచామని, టీజీ సీడ్స్ విత్తన కేంద్రంలో రైతులకు ఆరు శాతం రాయితీతో, రవాణా ఖర్చు లేకుండా గ్రామాలకు విత్తనాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,మాధురి పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట,సామాజిక తెలంగాణ మే -03**



ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నార్సింగ్ గ్రామానికి చెందిన బోడ యాదయ్య (48) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు ఇతడు గత కొంతకాలంగా మధ్యానికి బానిసై మద్యం మత్తులో అప్పుడప్పుడు ఇంట్లో గొడవలు పడేవాడు జీవితంపై విరక్తి చెందిన యాదయ్య శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిన్ను సమృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

# మినీ రవీంద్ర భారతి కేసీఆర్, భాస్కర్ రావు,ల సొత్తు కాదు అది తెలంగాణ ప్రజల ఆస్తి





**-మిర్యాలగూడ అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు**

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై అవాకులు చవాకులు పేలిస్తే తగిన బుద్ధి చెప్తాం...నూకల వేణుగోపాల్ రెడ్డి**

**-ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా కెసిఆర్ రవీంద్ర భారతి నామకరణ చేయటం దుర్మార్గ చర్య**

**మిర్యాలగూడ ప్రతినిధి// మే 3:(సామాజిక తెలంగాణ):-**

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో మినీ రవీంద్రభారతిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్న బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇదే వేదికగా మా శాసనసభ్యులు బిఎల్ఆర్ పై అవాకులు చవాకులు పేలుతూ టిఆర్ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యులు భాస్కరరావు తదితర నాయకులు వారు చేసినటువంటి అవినీతి పనులను కప్పిపుచ్చుకోవటానికి మసి పూసి మారేడు కాయ చేయాలనే ఉద్దేశంతో వారు నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం జరిగిందని, మినీ రవీంద్ర భారతి పేరుని ఎలాంటి అనుమతులు లేకుండా వారి ఇష్టారాజ్యంగా కెసిఆర్ కళాభారతిగా నామకరణం చేయడం ఎంత వరకు సమంజసమో ఇక్కడ ఉన్న మీడియా మిత్రులందరికి కూడా తెలుసునని, అదేవిధంగా ఈ మినీ రవీంద్ర భారతి 2006లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ జైపాల్ రెడ్డి తీసుకు వచ్చినటువంటి నిధులతో శంకుస్థాపన చేసుకుని దాని నిర్మాణ ప్రారంభం చేయడం జరిగిందని. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఒక కోటి 1.30 లక్షల పండును తీసుకురావడం జరిగిందని, మిగిలిన మొత్తాన్ని టి ఎఫ్ యు ఐ డి సి నిధుల ద్వారా తీసుకువచ్చి దాదాపుగా 9 కోట్ల చిల్లర వ్యయంతో ఈ మినీ రవీంద్రభారతిని నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. దీనిలో మొదటగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి వారు నష్టపోయే విధంగా ఈ బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు బిల్లు రాకుండా చేసి వారిని దివాలా తీయించి ఆ వర్కులను భాస్కరరావు వారి బినామీలకు ఇప్పించి ఎస్టిమేట్లను పలుమార్లు మార్చి బిల్లులు ఎక్కువగా రాయించుకొని నాసిరకం పనులు చేసినటువంటి ఘనత మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు దేనిని భాస్కర్ రావు నిన్న మాట్లాడుతూ సెంట్రల్ ఏసి చేయించానని చాలా గొప్పగా చెప్పుకున్నారని వారు అంత గొప్పగా సెంట్రల్ ఏసి చేయిస్తే మొన్న జరిగినటువంటి ప్రభాకర్ పదవి విరమణ కార్యక్రమంలో కూలర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని, భాస్కరరావు హయాంలో ఉన్నటువంటి డి ఈ సాయి లక్ష్మితో అన్ని దొంగ బిల్లులు రాయించుకుని అందులో అన్ని నాసిరకం వర్కులు చేసి వారి బిల్లులు పాస్ చేయించుకునేందుకు బతికి ఉన్నటువంటి అప్పటి సీఎం కేసీఆర్ పేరుని పెట్టి బిల్లులు పాస్ చేయించుకోవాలని దుర్దేశంతో కేసీఆర్ కళాభారతిగా పేరు పెట్టారని అధికారికంగా దానికి ఎలాంటి ఆనవాళ్లు లేవని అది కేవలం మినీ రవీంద్ర భారతి గానే పిలవబడుతుందని, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు క్యాంప్ ఆఫీస్ ఆయన కట్టించిందని అందులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఉండవద్దని అవాకులు చివాకులు మాట్లాడాలని అయితే క్యాంప్ ఆఫీస్ అనేది కేసీఆర్ అబ్బ సొత్తు గానీ భాస్కరరావు అబ్బ సొత్తు గానీ కాదని అది తెలంగాణ ప్రజల ఆస్తి అని ఎమ్మెల్యేగా ఎవరు ఉంటే వారు అందులో ఉండే అధికారం ఉందని ఆ మాత్రం ఇంకిత జ్ఞానం కూడా లేని భాస్కరరావు మిర్యాలగూడ పేరు కూడా మార్చుతానని అడ్డగోలుగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం అని వారు ఆంధ్ర ప్రాంతంలోని నాదెండ్ల నుండి వచ్చి ఇక్కడ జానా రెడ్డి సూట్ కేసులు మోస్తూ అక్కడి మాటలు ఇక్కడ ఇక్కడి మాటలు అక్కడ చేరవేస్తూ అందరి వాడైనా ప్రియతమ నేత జానారెడ్డిని మోసం చేసి మాయమాటలు చెప్పి ఎమ్మెల్యే అయి గెలిపించిన పార్టీని నమ్మి సీటు ఇచ్చిన పెద్దలు జానా రెడ్డిని మోసం చేసిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉంటే మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు బోట్ క్లబ్ లో ఉండే విషయం మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని మన నాయకుడు ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈ బిఆర్ఎస్ నాయకులు పిచ్చి లేసి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మరొకసారి ఇలా మాట్లాడితే ఈ ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, జడ్పిటిసి నాగు నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, పాతూరు ప్రసాద్, బండి యాదగిరి రెడ్డి, రుణాల్ రెడ్డి, రవి నాయక్, కొమ్మన నాగలక్ష్మి, పందిరి అనిత, ఆలగడప గిరిధర్, జావీద్ మూవీస్, యాదగిరి, గుంజ శ్రీను, చల్లా వెంకన్న, గంధం క్రికెటర్ జానీ, మల్లాల అమృత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సలీం, జిల్లా ఎన్ఎస్ఈ అధ్యక్షుడు ఆరిఫ్, పగడాల నాగిరెడ్డి, రమేష్ నాయక్, బంటు లక్ష్మీనారాయణ, మేకల శ్రీనివాస్, బాసాని గిరి, గోదాల జానకి రామ్ రెడ్డి, గొట్టిముక్కల లక్ష్మణ్, అబ్దుల్లా, బెజ్జం నాగరాజు, బూడిద సైదులు, విష్ణు, ఉబ్బపెల్లి కాశయ్య, బంటు వీటి, బంటు శీను, గోవర్ధన చారి, చక్రి, ఔటా శీను, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, వెంకటకృష్ణ, హడావత్ అశోక్ నాయక్, నాగు నాయక్, పట్టణ అధ్యక్షుడు ఫర్వేజ్ ఖాన్, సోషల్ మీడియా కన్వీనర్ శరత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం.







**-సింగరేణి రిటైర్డు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో.**

**సామాజిక తెలంగాణ**
**క్యాతనపల్లి మున్సిపాలిటీమంచిర్యాల జిల్లా**

ప్రపంచానికి,దేశానికి వెలుగులనిచ్చే సిరులతల్లి సింగరేణి బొగ్గు బావులలో కష్టపడి పనిచేసి రిటైర్డు అయినా కార్మికుల కుటుంబాలు,వారి జీవితాలు ఆగొమ్య పరిస్థితిలో ఉన్న విషయాన్ని గమనించి అప్పటి పెద్దపల్లి ఎంపి కార్మిక శాఖమంత్రి స్వర్గీయ గడ్డం వెంకట స్వామి (కాక ) చొరవతో 1998 లో సింగరేణి విశ్రాంత కార్మికుల కుటుంబాలకు ఫెన్షన్ ద్వారా కొంత అండగా ఉండే విధంగా కృషి చేసి అమలు చేయడం జరిగింది.అప్పటినుండి ఇప్పటి వరకు ఎలాంటి పెంపుదల లేకుండా కాక ద్వారా అమలయిన పెన్షన్ విధానం మాత్రమే కొనసాగుతుంది.ఇప్పటికీ సింగరేణి విశ్రాంత కార్మికులకు ప్రతినెలా 500,1000,1500 మాత్రమే వస్తుండటంతో చాలిచాలకుండ,వయసు రీత్యా అనారోగ్యాలు,వైద్య ఖర్చులు,ఇంటి ఖర్చులు, వగైరా లాంటి ఖర్చులు,ఇప్పటి ధరలకు సరిపోని ఖర్చులు, కొంత మంది కార్మికులైతే ఇంట్లో కర్చులెక్కువై,కన్స్ట్రక్షన్ లవద్ద వాచ్ మెన్ గా,ప్రైవేట్ ఉద్యోగాల్లో నెల జీతానికి కష్టపడుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని గమనించి, పెద్దమనసుతో ఆలోచించిన పెద్దపల్లి ఎంపీ కాక మనవడు అయినాగడ్డం వంశిక్రిష్ణ ఇటీవల పార్లమెంట్ లో సింగరేణి విశ్రాంత కార్మికుల పెన్షన్ పెంచేవిధంగా కృషి చేయడం జరిగింది.ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డు కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షుడు కుమ్మరి మల్లయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద శనివారం పెద్దపల్లి ఎంపి గడ్డం వంశి క్రిష్ణ చిత్రపటానికి పాలభిషేకం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2000 సంవత్సరం నుండి 2014 వ,సంవత్సరం వరకు సింగరేణిలో పని చేసి పదవి విరమణ పొందిన కార్మికుల కొరకైప్రతి ఒక్కబొగ్గుటబ్ ద్వారా వచ్చే సంపద నుండి 20/ చొప్పున జమచేసి 140 కోట్ల రూపాయలను పెన్షన్ నిధి పొందే విధంగా కృషి చేస్తూ.. విశ్రాంత కార్మికులకు ప్రతి నెల 10000/ పెన్షన్ వచ్చేలా కృషి చేయడం చాల సంతోషకరమైన విషయమని, మా కోసం ఏ నాయకుడు కానీ,గెలిచిన కార్మిక యూనియన్ నాయకులు కానీ, కనీసం ఏ ఒక్క రోజు మా గురించి మాట్లాడిన దాఖాలు లేవని,మేం కార్మికులుగా ఉన్న సమయంలో మా ఓట్లతో గుర్తింపు సంఘంగా ఏర్పడి వారి ఆర్థిక సంపదను మాత్రం పెంచుకొన్నారాన్నారని కొంత బాధను వెళ్ళబుచ్చారు. అప్పుడు ఫెన్సన్ అమలు చేసింది వెంకటస్వామి (కాక )ఐతే ఇప్పుడు అదే పెన్షన్ ను పెంచేవిధంగా కృషి చేసి మమ్మల్ని గుర్తించిన (కాక ) వెంకటస్వామి మనవడు వంశి క్రిష్ణ కి విశ్రాంత కార్మికుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,వారి కుటుంబానికి విశ్రాంత కార్మికులు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో సాతి శంకరయ్య, మెరుగు బాలయ్య, విశ్రాంత కార్మికులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేట్ లో 1వ సర్వేనెంబర్ గల భూమిని కాపాడండి

**-అమీన్పూర్ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత**

**-1వ సర్వేనెంబర్ గల భూమి కబ్జాకు గురి**

**-కిష్టారెడ్డిపేట్ దళిత వాడ సంఘ నాయకుల ఆరోపణ**

**సామాజిక తెలంగాణ పటాన్చెరు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట లోని 1వ సర్వే నెంబరు గల భూమిని కాపాడాలంటూ మండల తహసిల్దార్ కి వినతి పత్రం కిష్టారెడ్డిపేట దళిత వాడ నాయకులు ప్రజా ప్రతినిధులు అందజేయడం జరిగింది.సుమారు 60 సంవత్సరాల నుండి మాల మాదిగ దళితవాడ నాయకుల సమాధులు ఉంటున్న 1వ సర్వే నెంబర్ యొక్క స్థలాన్ని కొందరు మైనార్టీ,కటిక సోదరులు కలిసి ఆ యొక్క స్థలాన్ని అర్ధరాత్రి సమయంలో జెసిబి



తో సమాధులను తొలగించడం జరిగింది. దళితవాడ సంఘ నాయకులు వెంటనే చేరుకొని ఆ యొక్క అన్యక్రాంతమైన భూమిని వెంటనే కాపాడాలని గ్రామ పెద్దలను సైతం కోరుతూ మండల అధికారి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయంపై తహసిల్దార్ వెంటనే స్పందించి సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బందిని వెంటనే స్థలం పరిశీలించేందుకు పంపించి హద్దులు నిర్ణయించి వాటి యొక్క రెండు రోజుల్లో స్థలం యొక్క



వివాదాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి ఎవరిది వారికి తేల్చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ,టీ మాణిక్యం,బి రాములు, కృష్ణ,చీమలదారి ముత్యాలు,జంగులు,కే దుర్గయ్య,బి అశోక్, నర్సింగరావు, బిక్షపతి, శివ ప్రకాష్, దుర్గయ్య, దర్శన్, బాబురావు, మురళి, ప్రశాంత్, చిట్టి ప్రవీణ్, చిన్న, బి రాజు, శ్రీకాంత్, రామస్వామి, బి రవి, రాందాస్, ఈ లింగం, అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ గవర్నమెంట్ అంటేనే రైతుకు గ్యారంటీ

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రం తోపాటు కేశపూర్ కొత్తూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈరోజు సందర్శించిన సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైస్ మిల్లర్ల కొమ్ముకాస్తూ క్వింటలు ధాన్యం తూకం వేస్తె ఏడు నుంచి పది కిలోలు తప్ప తాలూపేరు తో కటింగ్ చేసేదని డబ్బులు కూడా సకాలంలో చెల్లించేది కాదని కానీ తెలంగాణ రాష్ట్రంలోరేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు సకాలంలో డబ్బులు ఖాతాలో వేస్తుందని తూ కం వేసిన మూడు రోజులకే డబ్బులు చెల్లిస్తున్నదని అలాగే సన్నాళ్లకు కూడా వారం రోజుల్లోపు బోనస్ కూడా చెల్లిస్తున్న ద ని అన్నారు ఈ పర్యటనలో జువ్వాడి కృష్ణారావు వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి వెంకట్ రామరాజు రాజశేఖర్ భూస రాజేశ్వర్ పురుషోత్తం గంగాధర్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేందర్ ప్యాక్స్ సీఈఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మధ్యావర్థులు అవసరం లేదు. నన్ను నేరుగా వచ్చి కలవచ్చు. సమస్యలు పరిష్కరిస్తాం.

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.**

**-"ప్రజలే మా ప్రాధాన్యం"-ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**

**మహబూబాబాద్ జిల్లా మే 3 ( సామాజిక తెలంగాణ):**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలతో నేరుగా సంబంధాన్ని పెంపొందించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ... "ప్రతి పౌరుడు తన సమస్యను నేరుగా పోలీస్ అధికారులను కలుసుకొని తెలియజేయవచ్చు. మధ్యవర్తులు అవసరం లేదు" అని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ పూర్తిగా నిబద్ధంగా పనిచేస్తుందని తెలిపారు.

**- "ఎస్పీని కలవాలా? నేరుగా వచ్చేయండి"-బంధనాలే లేవు.**

ఇకపై ఎవరైనా జిల్లా ఎస్పీని కలవాలంటే ప్రత్యేక సమయాలు, సిఫార్సులు అవసరం లేదు. ఎవరైనా నేరుగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యను స్వయంగా ఎస్పీ కి చెప్పవచ్చు. ఈ విధానం ద్వారా ప్రజలకు భరోసా కలగడం తో పాటు, సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని



భావిస్తున్నారు అధికారులు.

**-మధ్యవర్తుల ముగింపు-నేరుగా ప్రజలతోనే సంభాషణ.**

పోలీస్ శాఖకు ప్రజల సమస్యలు తచ్చాడకుండా చేరేలా ఈ చర్య ముఖ్య పాత్ర పోషిస్తుంది. చాలా సందర్భాలలో మధ్యవర్తులు సమస్యను వక్రీకరించి తెలియజేసే అవకాశముంటుందని ఎస్పీ అన్నారు. అందువల్ల ప్రజలతో నేరుగా ముఖాముఖిగా సంభాషించడం ద్వారా సమగ్ర సమాచారంతో తగిన చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు.

**-పారదర్శక పాలనకు ఇదే మార్గం-ఎస్పీ కార్యాలయం అందరికీ అందుబాటులో**

ప్రజల భద్రత, న్యాయం కోసం పారదర్శక విధానాలు తీసుకోవడమే పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ చెప్పారు. ప్రతి రోజూ కార్యాలయం విధి నిర్వహణ ప్రకారం పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. వారి సమస్యలు నిర్భయంగా చెప్పేలా ఒక ప్రజాస్నేహపూరిత వాతావరణాన్ని ఏర్పరుస్తామన్నారు.

**-"పోలీసులు ప్రజల మిత్రులే" -సమాజానికి హామీ ఇచ్చిన పోలీస్ శాఖ.**

"పోలీసులు ప్రజల మిత్రులుగా ఉండాలి" అనే లక్ష్యంతో ప్రజల వద్దకు నేరుగా చేరేందుకు ఎస్పీ చేసిన ఈ ప్రకటన శుభ సూచికంగా మారింది. సామాన్య పౌరుడి నుంచి బాధితుని వరకు అందరికీ ఒకే విధమైన అవకాశాన్ని కల్పించేలా ఈ విధానం ఉండబోతోందని అధికారులు తెలిపారు. న్యాయం అందాలంటే నేరుగా న్యాయ వ్యవస్థను కలవడం అవసరం అనే సందేశాన్ని ఇస్తోంది ఈ ప్రణాళిక.

# పహల్గామ్ దాడికి నిరసనగా పట్టణబంద్ ప్రశాంతం..

**సామాజిక తెలంగాణ క్యాతనపల్లి మున్సిపాలిటీ మంచిర్యాల జిల్లా**



జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం సమీపంలో ఇటీవల హిందూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పట్టణ వ్యాపారుల బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ బందులో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ, వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని తమ వ్యాపార దుకాణాలను మూసివేసి స్వచ్ఛందంగా సంఘీభావం ప్రకటించారు. అమాయకులైన హిందూ పర్యాటకులను ముష్కరులు లక్ష్యంగా చేసుకొని కాల్పులకు తెగబడడం హేయనీయమైన చర్యఅని అందుకే స్వచ్ఛందంగా బందు పాటిస్తున్నామని పలువురు వ్యాపారస్తులు పేర్కొన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వ్యాపారులు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తోనే కుల గణనకు ఒప్పుకున్న నరేంద్ర మోడీ

**పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్.**

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 3**



బీసీలకు రాబోయే జనగణనతో పాటు కుల గణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఒత్తిడి తో నేనని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ పేర్కొన్నారు. పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఒతిడి తోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో హామీ ఇచ్చారని తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చి ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శం అన్నారు.

# సిద్ధులూరు గ్రామంలో నాలా కబ్జా..





**నాలా కబ్జా,అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

**(సామాజిక తెలంగాణ)వికారాబాద్ మే 03:**

అధికారుల పర్యవేక్షణ లోపంతో నాలాలు కబ్జకు గురవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు నోటీసులు జారీ చేసి అందినకాడికి దండుకొని పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామంలో అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం సర్వేనెంబర్ 148,162,208 గల సర్వే నంబర్ లో సుమారు 22.35 ఎకరాల భూమిలో వెంచర్ కొనసాగిస్తున్నారు. ఇదే భూమిలో భూమిలో నీళ్లు వెళ్లే కాలువ ఉంది. అధికారుల అండదండలతో ఆ కాలువను మూసివేసి ఆ కాల్వ పైనే రోడ్లు వేస్తూ అక్రమ వెంచర్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. చుట్టుపక్కల రైతులకు దారి వదలకుండా ఫ్రీ కాస్ట్ వేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. అదేవిధంగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ నుంచి శంకర్పల్లి చేవెళ్ల రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూమి నుంచి నాలా వెళు



ంది అదే నాలాను కొంతమంది రియల్ ఎస్టేట్ వారు ఆ నాలాను మూసివేసి నాలాపై రోడ్లు వేసి అక్రమ వెంచర్ కొనసాగిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. రోడ్డు పక్కల ఉన్న అక్రమ వెంచర్ కొనసాగుతున్న అదే రహదారిపై ప్రతినిత్యం మండల రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు రెవిన్యూ సిబ్బంది నిత్యం వెళుతూ ఉంటారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా ఈ వెంచర్ తతంగం జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. నాలాలో అక్రమ వెంచర్ చేపడుతున్న వ్యక్తి తనకు అధికారులు అండదండలు ఉన్నాయని చెప్పుకుంటున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. అరక ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేకున్నా దర్జాగా వెంచర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. రియాల్టర్లు చెప్పేది ఒకటి చేసేది మరొకటి లా ఉంది వెంచర్ కు డిటిసిపి,రేరా వంటి సంస్థల అనుమతులు తీసుకున్నామని, అన్ని అనుమతులు ఉన్నాయని వెంచర్ యజమాని చెప్తున్నారు. కూతపెట్టు దూరంలో ఉన్న జిల్లా కార్యాలయం ఉన్న సంబంధిత అధికారులకు తెలియకుండానే ఈ తతంగం నడుస్తుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. సంబంధిత అధికారులను మేనేజ్ చేస్తే ఏమైనా చేసుకోవచ్చున్న ధీమాతో రియాల్టర్లు వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ స్తంభాలు,పాతడం వంటి పనులు చక చకా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివిధ స్థాయిలలో రియాల్టర్లు వికారాబాద్ మండల పరిధిలో వ్యవసాయ భూముల్లో ఏకంగా రోళ్లు వేస్తున్నారు. సిమెంట్ పలకల తో పహారి నిర్మిస్తున్నారు.సాగు భూముల్లో రోడ్లు వేసి,పహారీలు కడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంతు పట్టడం లేదు.సాగు భూములను విద్వాంసం చేసే హక్కు ఎవరికీ లేదు.ఒకవేళ వెంచర్లు వేస్తే నిబంధన పాటించాలి.అధికారులు కార్యాలయాలకే పరిమితమై అడ్డదారి పనులకు ఉత్తమిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

# ఘనంగా ఐఎన్టీయూసీ 78 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**సామాజిక తెలంగాణ క్యాతనపల్లి మున్సిపాలిటీ మంచిర్యాల జిల్లా.**

ఐఎన్టీయూసీ 78 వ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెక్రెటరీ జనరల్,కనీస వేతనాల బోర్డు చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు తేజావత్ రాంబాబు,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘ బుచ్చయ్య యాదవ్ లు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తూ కార్మికులకు అండగా ఉంటూ ఎన్నో హక్కులను ఐఎన్టీయూసీసాధించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రెటరీ బత్తుల వేణు,సిహెచ్పి ఫిట్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్,కాసర్ల ప్రకాష్,ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# తనకు వచ్చిన నగదు బహుమతిని అమ్మానాన్న అనాధాశ్రమానికి ఇచ్చిన మనోజ్ కుమార్.



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 3.**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆర్ల మనోజ్ కుమార్ విద్యార్థి తాజాగా వచ్చిన పదో తరగతి ఫలితాల్లో 576 మార్కులు సాధించి చౌటుప్పల్ మండలం మొదటి ర్యాంకు వచ్చినందున స్కూల్ యాజమాన్యం విద్యార్థి మనోజ్ కుమార్ కు 25 వేల రూపాయలు బహుమతిగా ఇచ్చారు. విద్యార్థి మనోజ్ కుమార్ ఉదార స్వభావం కలవాడై అట్టి బహుమతిగా వచ్చిన 25 వేల రూపాయలను స్థానిక అమ్మానాన్న అనాధాశ్రమం కు నిత్యావసర సరుకులు ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ తల్లిదండ్రులు ఆర్ల జంగయ్య, మంజుల, వినయ్ కుమార్ స్నేహ ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే. వి. బి. కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మరియు ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,ఐ పి ఎస్



**(సామాజిక తెలంగాణ)వికారాబాద్ మే 03:**

ఆదివారం జరగనున్న నీట్ (నీట్) పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా పోలీస్ అధికారి కె. నారాయణ రెడ్డి తెలిపారు.వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాలను గుర్తించామని,వీటిలో 1193 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల రీత్యా, సి ఆర్ పి సి సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు.ఎవ్వరూ పరీక్షా కేంద్రాల సమీపంలో అనవసరంగా గుమిగూడవద్దని,తల్లిదండ్రులు మరియు గార్డియన్లు అభ్యర్థులను డ్రాప్ చేసి వెంటనే ప్రదేశాన్ని విడిచిపెట్టాలని సూచించారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసి వేయాలని ఎస్పీ, ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# పెగడ పల్లి లో పారిశుధ్య పనులను పర్యవేక్షించిన జైపూర్ ఎంపిఓ బాపూ రావు



**మంచిర్యాల జిల్లా,మే3, సామాజిక తెలంగాణ ( ప్రతినిధి S జెలంధర్ ):**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా శనివారం పెగడపల్లి గ్రామ పంచాయతీనీ సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియ చేసినారు. వాటర్ అండ్ శానిటేషన్ కు సంభందించిన 7 రిజిష్టర్లను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్ నందు కంపోస్టు ఎరువు తయారు చేయాలని సూచించారు. నర్సరీని పరిశీలించి మొక్కలు 100శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీరు సరఫరా లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలనీ,పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే సరిచేయించాలని సూచించారు. ఇట్టి పర్యటనలో ఎంపిఓ వెంట పంచాయితీ కార్యదర్శి పావని పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

### నల్లబెల్లి ఏపీఎం.సునీత.చిట్యాల తిరుపతి రెడ్డి.



**నల్లబెల్లి, మే 3, సామాజిక తెలంగాణ:**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో. మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని శనిగరం. ముచ్చింపుల. రంగాపురం. రేలగుంట గ్రామాలలో మదర్ తెరిసా మహిళా సమాఖ్య ఏపిఎం.సునీత ఐకేపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు పండించిన ఆఖరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి తాలు మట్టి లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు వైనాల అశోక్ .ఇఫ్తార్ శేఖర్ గౌడ్. ప్రధాన కార్యదర్శి చార్ల శివా రెడ్డి. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్. నాయకులు జిల్లా మునీందర్. దేగల కృష్ణ. జెట్టి రామ్మూర్తి. గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్. వెంగళ దాసు రమేష్. జంగిలి మోహన్. పోగుల కుమారస్వామి. అర్షం యాకయ్య.వైనాల పవన్. నీరెడ్డి బిక్షపతి.మాసంపల్లి అఖిల్. రవీందర్రావు. పూల్ సింగ్ తదితరులుపాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ది కావడానికి మహిళా సంఘాలు బలోపేతం కావాలి

### -ప్రాజెక్ట్ ఆఫీసర్ బి శ్రీనివాస్



**మే 3 సనత్ నగర్ సామాజిక తెలంగాణ**

ఆదిత్య నగర్ కమ్యూనిటీ హాల్ నూతన మహిళ సంఘాలు రిసోర్స్ పర్సన్స్ మరియు సీనియర్ సిటిజన్స్ సంఘ సభ్యులు ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రాజెక్టు ఆఫీసర్ B. శ్రీనివాస్ మాట్లాడుతూ 18 నుండి 55 వయసు ఉన్న మహిళల అందరినీ మహిళా సంఘాలలో ఏర్పాటు చేయాలి మరియు ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేయాలి అని వివరించారు ప్రతి మహిళ ఆర్థికంగా మరియు సామాజికంగా మహిళలు అభివృద్ధి కావడానికి మహిళ సంఘాలు తోడ్పాటు అందించడం జరుగుతుంది మరియు ప్రభుత్వం సంక్షేమ పథకాల లో మహిళ సంఘాల మహిళలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు మహిళలకు వివిధ కార్యక్రమాలలో నైపుణ్యత,శిక్షణ, స్వయం ఉపాధి నెల కొలపడానికి సహాయ పడుతుందన్నారు మహిళ సంఘాము లో ఉన్న మహిళలు అందరికీ ప్రమాద బీమా మరియూ లోనూ బీమా ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో భాగంగా మహిళా సంఘం లో ఉన్న వాళ్ళకి,2లక్షల లోనూ బీమా మరియు 10 లక్షల వరకు ప్రమాద బీమా అందజేయడం జరుగుతుంది. కావున ప్రతీ మహిళ, మహిళా సంఘాల లో ఉండాలని ప్రత్యేకగా ప్రతి ఇంటి ఇంటి సర్వే నిర్వహణ చేయాలీ అని తీర్మానం చేయడం జరిగింది ఇట్టి సర్వే ను రిసోర్స్ పర్సన్స్ మరియు ఇది వరకు మహిళా సంఘాల లో ఉన్న చురుకు హైనా మహిళలు మరియు ఎస్ ఎల్ ఎఫ్ ప్రసిడెంట్ బృందాలుగా ఏర్పడి ఇంటి ఇంటి సర్వే చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ప్రతి బస్తీలో సర్వే చేయడం జరుగుతుంది కావున ఆయా ఆయా బస్తీలో ఉన్న ప్రజా ప్రతినిధులు మరియు సంక్షేమ సంఘాల ప్రతినిధులు మరియు సీనియర్ సిటిజన్ సంఘా సభ్యుల అందరూ కూడా సహకారం అందించాలని కోరడం జరగింది.ఈ సమావేశానికి ఎస్ ఎల్ ఎఫ్ ప్రసిడెంట్ మరియు రిసోర్స్ పర్సన్స్ మరియు సీనియర్ సిటిజన్ సంఘా సభ్యులు కమ్యూనిటీ ఆర్గనైజర్ మాణయా హాజరు కావడం జరిగింది.

# జర్నలిజంలో రాణించాలి అంటే జర్నలిస్టునవే అంకితభావం ఉండాలి.

### మచ్చ రమేష్ సీనియర్ జర్నలిస్టు ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో



**భువనగిరి,మే 3సామాజిక తెలంగాణ**

ఈ సమాజంలో జర్నలిస్టు గా ఉన్నవాడికి విమర్శలే బలం.అసలు విమర్శలు లేవు అంటే.జర్నలిస్టులు వారి కలాన్ని పదునుగా వాడాల్సిన అవసరం ఇంకా ఉందని గ్రహించాలి.ఎవరో ఏదో అంటారని,జరుగుతున్న అక్రమాలను రాయడానికి భయపడితే,జర్నలిస్ట్ గా రాణించడం చాలా కష్టం. రాయడం అంటే ఏ అంశమైనా జర్నలిస్ట్ పరిశోధించి, పరిశీలించి పక్కా ఆధారాలతో వార్త/వార్తా కథనాలు రాయాలి.అలా కాకుండా మనిషిలో భయం ఉన్నప్పుడు, మనసులో జర్నలిస్టు అన్న ఆలోచనను తీసేయడం ఈ సమాజానికి గౌరవం ఇవ్వడమే..!అలా కాకుండా,ఈ జర్నలిజంలో ఉంటే సమాజంలో గౌరవ, మర్యాదలు ఉంటాయని, హుందాగా బ్రతికేయవచ్చు అనుకుంటే అది చాలా పొరపాటు.ఈ సమాజానికి రక్షణగా ఉండాల్సిన మీడియారంగంలో ఉండి, కంచె పంటపొలాన్ని మేసివేసినట్లుగా ఉంటుంది. నీతి-నిజాయితీ లతో జర్నలిజం వృత్తిలా కాకుండా,సామాజిక బాధ్యతతో మంచి జర్నలిస్ట్ గా ఎదగాలని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని సీనియర్ జర్నలిస్ట్ రమేష్ అన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి పిఏ హనుమాన్లుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల కదులూరి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ యాదయ్య,కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలరాజు గౌడ్, యూత్ అధ్యక్షుడు, హరి ప్రసాద్, వడ్ల విశ్వేశ్వర చారి, నాయి కోటి నరసింహులు, వడ్ల భూమేష్, మాసన్న గారి నాగరాజు, నీలకంటి సుదర్శన్, కొరవటి అశోక్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ల దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఇలాంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని సుఖ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత




**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే(3):**

మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన మనోహర్ అనే వ్యక్తి తన సెల్ ఫోన్ ను ఫిబ్రవరి నెలలో పోగొట్టుకున్నాడు అతడు గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ లో తన సెల్ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేశాడు. ఆ ఫోన్ ను సిఈఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు సెల్ ఫోన్ ను గుర్తించారు. శనివారం బాధితునికి సెల్ ఫోన్ ను అప్పగించినట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ తెలిపారు.

# ఆలుబాకలో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు..



**సామాజిక తెలంగాణ వెంకటాపురం మే 3:**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం ఆలుబాకలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాల ను ఇసుక మాఫియా తవ్వుతూ రెచ్చిపోతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాము అధికార పార్టీ నేతలమంటూ ప్రభుత్వానికి రావలసిన రాయల్టీకి గండి కొడుతూ వందలాది టిప్పర్ల గ్రావెల్ ను ఇసుక మాఫియ తరలించుకు పోతున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియా అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉన్నతాధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మే 5వ తేది నుంచి కొండాపూర్ మండలంలో భూభారతి అవగాహన సదస్సులు

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి.



**సామాజిక తెలంగాణ న్యూస్ సంగారెడ్డి:**

సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి కొండాపూర్ మండల అధికారులతో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండాపూర్ మండలంలోని 23 గ్రామాలలో మే నెల 5వ తేదీ నుండి 19వ తేదీ వరకు భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాధురి, ఆర్డీవో రవీందర్ రెడ్డి మరియు జిల్లా రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



**సామాజిక తెలంగాణ వెంకటాపురం మే 3:**

అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు వాహనాలను శనివారం సాయంత్రం ములుగు జిల్లా వెంకటాపురం టేకుల బోరు వద్ద పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఎస్సై తిరుపతిరావు కథనం ప్రకారం.. ఎస్పీ శబరీశ్ ఆదేశాల మేరకు స్థానిక సీఐ బండారి కుమార్ సూచనల మేరకు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా పశువులు తరలిస్తున్న ఒక కంటైనర్లు, ఒక డీసీఎం వాహనాన్ని తనిఖీ చేశామన్నారు. రహదారి కొనుగోలు అనుమతులు లేకుండా కిక్కిరిసి కట్టేసి ఆహారం (మేత), తాగునీటి సౌకర్యం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 44 పశువులను తరలిస్తుండడంతో పట్టుకున్నామన్నారు. లారీ డ్రైవర్లు, క్లీనర్లు ఎండి. కాళ్ళ కృష్ణ, షేక్ అలీ పాషా, మారపాక రాజు, ఇనుగాల ఐలయ్య, ఇనుగాల లక్ష్మణ్ అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతూ పశువులను గోశాలకు తరలిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మూగజీవాలను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

సామాజిక తెలంగాణ

మే 4,ఆదివారం 2025

# మినీ రవీంద్రభారతిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం





**సామాజిక తెలంగాణ దినపత్రిక మిర్యాలగూడ టౌన్ ప్రతినిధి 03 /03/2025**

ఈ సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్లు ఇదే వేదికగా మా శాసనసభ్యులు బిఎల్ఆర్ గారి పై అవాకులు చవాకులు పేలుతూ టిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు భాస్కరరావు తదితర నాయకులు తదితర నాయకులు వారు చేసినటువంటి అవినీతి పనులను కప్పిపుచ్చుకోవటానికి మసి పూసి మారేడు కాయ చేయాలనే ఉద్దేశంతో వారు నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం జరిగిందని మినీ రవీంద్ర భారతి పేరుని ఎలాంటి అనుమతులు లేకుండా వారి ఇష్టారాజ్యంగా కెసిఆర్ కళాభారతిగా నామకరణం చేయడం ఎంతవరకు సమంజసమో ఇక్కడ ఉన్న మీడియా మిత్రులందరికి కూడా తెలుసునని అదేవిధంగా ఈ మినీ రవీంద్ర భారతి 2006లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ జైపాల్ రెడ్డి గారు తీసుకు వచ్చినటువంటి నిధులతో శంకుస్థాపన చేసుకుని దాని నిర్మాణ ప్రారంభం చేయడం జరిగిందని ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు ఒక కోటి 1.30 లక్షల పందును తీసుకురావడం జరిగిందని మిగిలిన మొత్తాన్ని టి ఎఫ్ యు ఐ డి సి నిధుల ద్వారా తీసుకువచ్చి దాదాపుగా 9 కోట్ల చిల్లర వ్యయంతో ఈ మినీ రవీంద్రభారతిని నిర్మాణం చేయడం జరిగిందని దీనిలో మొదటగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి వారు నష్టపోయే విధంగా ఈ బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు బిల్లు రాకుండా చేసి వారిని దివాలా తీయించి ఆ వర్కులను భాస్కరరావు వారి బినామీలకు ఇప్పించి ఎస్టిమేట్లను పలుమార్లు మార్చి బిల్లులు ఎక్కువగా రాయించుకొని నాసిరకం పనులు చేసినటువంటి ఘనత మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు దేనిని భాస్కర్ రావు గారు నిన్న మాట్లాడుతూ సెంట్రల్ ఏసి చేయించానని చాలా గొప్పగా చెప్పుకున్నారని వారు అంత గొప్పగా సెంట్రల్ ఏసి చేయిస్తే మొన్న జరిగినటువంటి ప్రభాకర్ గారి పదవి విరమణ కార్యక్రమంలో కూలర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని భాస్కరరావు హయాంలో ఉన్నటువంటి డి ఈ సాయి లక్ష్మితో అన్ని దొంగ బిల్లులు రాయించుకుని అందులో అన్ని నాసిరకం వర్కులు చేసి వారి బిల్లులు పాస్ చేయించుకునేందుకు బతికి ఉన్నటువంటి అప్పటి సీఎం కేసీఆర్ పేరుని పెట్టి బిల్లులు పాస్ చేయించుకోవాలని దుర్దేశంతో కేసీఆర్ కళాభారతిగా పేరు పెట్టారని అధికారికంగా దానికి ఎలాంటి ఆనవాళ్లు లేవని అది కేవలం మినీ రవీంద్ర భారతి గానే పిలవబడుతుందని అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు క్యాంప్ ఆఫీస్ ఆయన కట్టించిందని అందులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ గారు ఉండవద్దని అవాకులు చివాకులు మాట్లాడాలని అయితే క్యాంప్ ఆఫీస్ అనేది కేసీఆర్ అబ్బ సొత్తు గానీ భాస్కరరావు అబ్బ సొత్తు గానీ కాదని అది తెలంగాణ ప్రజల ఆస్తి అని ఎమ్మెల్యేగా ఎవరు ఉంటే వారు అందులో ఉండే అధికారం ఉందని ఆ మాత్రం ఇంకిత జ్ఞానం కూడా లేని భాస్కరరావు మిర్యాలగూడ పేరు కూడా మార్చుతానని అడ్డగోలుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని వారు ఆంధ్ర ప్రాంతంలోని నాదెండ్ల నుండి వచ్చి ఇక్కడ జానా రెడ్డి గారు సూట్ కేసులు మోస్తూ అక్కడి మాటలు ఇక్కడ ఇక్కడి మాటలు అక్కడ చేరవేస్తూ అందరి వాడైనా ప్రియతమ నేత జానారెడ్డి గారిని మోసం చేసి మాయమాటలు చెప్పి ఎమ్మెల్యే అయి గెలిపించిన పార్టీని నమ్మి సీటు ఇచ్చిన పెద్దలు జానా రెడ్డి గారిని మోసం చేసిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉంటే మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు బోట్ క్లబ్ లో ఉండే విషయం మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని మన నాయకుడు ఎంపీ రఘువీర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గార్ల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈ బిఆర్ఎస్ నాయకులు పిచ్చి లేసి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మరొకసారి ఇలా మాట్లాడితే ఈ ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి జడ్పిటిసి నాగు నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి కొమ్ము శ్రీనివాస్ పాతూరు ప్రసాద్ బండి యాదగిరి రెడ్డి రుణాల్ రెడ్డి రవి నాయక్ కొమ్మన నాగలక్ష్మి పందిరి అనిత ఆలగడప గిరిధర్ జావీద్ మూవీస్ యాదగిరి గుంజ శ్రీను చల్లా వెంకన్న గంధం క్రికెటర్ జానీ మల్లాల అమృత రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు జిల్లా మైనార్టీ అధ్యక్షుడుసలీం జిల్లా ఎన్ఎస్ఈ అధ్యక్షుడు ఆరిఫ్ పగడాలనాగిరెడ్డి రమేష్ నాయక్ బంటు లక్ష్మీనారాయణ మేకల శ్రీనివాస్ బాసాని గిరి గోదాల జానకి రామ్ రెడ్డి గొట్టిముక్కల లక్ష్మణ్ అబ్దుల్లా బెజ్జం నాగరాజు బూడిద సైదులు విష్ణు ఉబ్బపెల్లి కాశయ్య బంటు వీటి బంటు శీను గోవర్ధన చారి చక్రి ఔటా శీను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్ వెంకటకృష్ణ పట్టణ అధ్యక్షుడు ఫర్వేజ్ ఖాన్ సోషల్ మీడియా కన్వీనర్ శరత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో మే డే కార్మికుల దినోత్సవం ఏర్పాటు కార్యక్రమానికి పారిశుద్ధ కార్మికులు మరియు కాలనీలో వివిధ పనులు చేసే కార్మికులు సమక్షంలో నిర్వహించడం జరిగింది పారిశుద్ధ్య కార్మికురాలు వెంకటమ్మ చే కేక్ కట్ చేయించి మిఠాయిలు కమిటీ సభ్యులు కాలనీవాసుల సమక్షంలో నిర్వహించడం జరిగింది అధ్యక్షులు పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు కర్షకులతో మేము ఎల్లప్పుడు కాలనీలో కలిసి మెలిసి పనులు చేయించుకుంటూ ముందుకెళుతున్నాం అలాంటి కార్మికులకు సన్మానం చేయటం మాకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నాము కార్మికులను మేము సమాజంలో గౌరవించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి జి ప్రసాద్ మహేష్ రెడ్డి వెంకటేశ్వరరావు శ్రీధర్ నాగేందర్ రెడ్డి సూర్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి కిషోర్ గ్రానైట్ సూర్యనారాయణ మూర్తి మాధవ్ లక్ష్మీనారాయణ కార్మికులు రవీందర్ నాయక్ అనసూయమ్మ శ్రీను భాస్కర్ సూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పేరుపేరునా పురేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# శాంతి చర్చలు జరపాలి

**139 వ మేడే సందర్భంగా ఆపరేషన్ కగారును ఎత్తివేసి, ఆదివాసుల జీవించే హక్కును పరిరక్షించాలని ఐ.ఎఫ్.టి.యు. డిమాండ్.**




**జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.**

మే-1 నుండి 30 వరకు మధ్యభారతంలో జరుగుతున్న మారణహోమ నివాణకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, ఎర్రజెండాలు ఏగురవేయాలని ఇఫ్టూ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా స్థానిక బాలాజీనగర్, కేసీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద మేడే అరుణ పథాకాన్ని పిఓడబ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి, ముస్లిం వెల్ఫేర్ కమిటీ మహ్మద్ పాషామియా సంయుక్తంగా కలిసి ఆవిష్కరించారు. 2025, మే-1, గురువారంరోజు ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, బడిగే వెంకటేష్, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ముస్లిం కమిటీ టి.కాలేషా, టివిఐవి మబ్బుబాలు, రవీందర్, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్యా మహ్మద్ రషీద్ ద్రావిడ తదితరులు ప్రసంగిస్తూ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని, 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చిన చట్టాన్ని రద్దు, కనీస వేతనం 28 వేలు, స్త్రీ-పురుషులకు సమాన పనికి సమాన వేతనం లాంటి తదితర డిమాండ్ల సాధనకు ఉద్యమించాలని కోరారు. తిండికి, బట్టకు, గుడ్డకు నోచుకోని నిరుపేద సామాన్య ప్రజానీకం మేడే కార్మికవర్గం అందించిన పోరాట స్ఫూర్తితో వర్గపోరాటాల ద్వారానే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయాన్ని గ్రహించి, కార్మిక, కర్షక, విద్యార్థి, మేదావులతో కలిసి సంఘటితంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. శోహేల్, సైయద్, గౌస్, సత్తార్, కైసర్, చంద్రమ్మ, స్వరూప పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఉచిత శిక్షణ శిబిరమును ఉపయోగించుకుని. విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి.

**-నల్లబెల్లి ఎంఈఓ.అనురాధ.**

**నల్లబెల్లి,మే 3, సామాజిక తెలంగాణ :**

తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల లో నిర్వహిస్తున్న ఈ వేసవి ఉచిత శిక్షణ శిబిరమును ఉపయోగించుకుని విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని నల్లబెల్లి ఎంఈఓ. ఎం. అనురాధ. తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరకాలము అంతా విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పట్టి మానసిక ఒత్తిడికి గురవుతారు వేసవి సెలవులలో సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవడానికి సెల్ ఫోన్ లకు అతుక్కుపోకుండా సమయాన్ని తమకు ఇష్టమైన రంగాలలో గడపడం కోసము తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ వరంగల్ జిల్లాలో 50 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేయడం జరిగినది అదేవిధంగా మన నల్లబెల్లి మండలంలో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది ఈ సంవత్సరము మే 5 నుండి మే 19 వరకు 15 రోజులపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభిస్తుంది ఉదయము 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తారు అందులో ఆటలు, డ్రాయింగ్, పెయింటింగ్, కరాటే,డాన్స్ స్పోకెన్ ఇంగ్లీష్ వంటి వివిధ రంగాలలో శిక్షణ ఇస్తారు ఈ శిబిరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలే కాకుండా హాస్టల్స్ లో చదివే ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు కూడా నమోదు చేసుకోవచ్చు బాల బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్నాక్స్ కూడా ఇవ్వబడుతుంది విద్యార్థులు వారికి నచ్చిన రంగంలో



ఎన్నిక చేసుకొని శిక్షణ తరగతులకు హాజరు కావచ్చు విద్యార్థులు నాలుగవ తారీకు లోపు ఆయా విభాగాలలో హెచ్ఎం గారిని కలిసి అప్లికేషన్ అందించగలరు వారి యొక్క వివరాలు తెలుపగలరు నల్లబెల్లి మండలంలో మండలంలో మూడు పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ నల్లబెల్లి జడ్పీహెచ్ఎస్ నందిగామ,జడ్పిహెచ్ఎస్ మేడిపల్లి పాఠశాలల్లో ఈ అవకాశం ఇవ్వడం జరిగింది కావున విద్యార్థినీ. విద్యార్థులకు తల్లిదండ్రులు. గ్రామస్తులు. గ్రామ పెద్దలు శ్రేయోభిలాషులు విద్యావంతులు యువకులు సహకరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత శిక్షణ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని ఎంఈఓ అనురాధ తెలిపారు.

# కన్నీటి పాలైన మామిడి తోట.

## మామిడి తోట ధ్వంసం - కలలన్నీ నేలకొరిగిన రోజు.

**మహబూబాబాద్ జిల్లా కురవి మే 3 (సామాజిక తెలంగాణ):**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంగారి గూడెం పరిధిలో గురువారం కురిసిన అకాల వర్షం వల్ల ఓ పెద్ద మామిడి తోట పూర్తిగా నాశనమైంది. లక్షల రూపాయలు పెట్టి కౌలుకు తీసుకున్న తోటను పరిరక్షించాలన్న ఆశలన్నీ ఒక్క వానతో నేలకొరిగిపోయాయి. ఈ తోటను కౌలుకు తీసుకున్న గోపా నాయక్ కంటతడి పెట్టుకుంటూ, "ఇది నా ఆశల పంట. నా కుటుంబ భవిష్యత్తును ఇందులో చూసుకున్నా. కానీ ప్రకృతి అలా నన్ను విస్మరించింది," అని వాపోయారు.

**- 'వాన కాదు -మన ఆశల మీద దాడి" : గోపా నాయక్ ఆవేదన.**

రైతు గోపా నాయక్ మాటల్లో నిస్సహాయత స్పష్టంగా కనిపిస్తుంది. "వాన అనిపించదు అది. నా ఆశల మీద పడ్డ భారం అనిపించింది. ఏడాది పొడవునా కష్టపడి చేసిన మామిడి తోట ఒక్క రోజులో అంతరించిపోవడం ఊహించలేను," అంటూ విలపించారు.ఆయన మాటల్లో ఆవేదన, కన్నీరు, అసహాయత అంతా పొగలేసి ఉంది.



గతంలో మామిడి పంట విత్తనాల నుంచి మొలకలు వచ్చే దాకా ఆయన పడిన కష్టాన్ని గుర్తు చేసుకుంటే, ఇవాళ తోట చిత్రాన్ని చూసి ఆయన కన్నీరు ఆగడం లేదు.

**-ప్రకృతి ప్రహారానికి బలైన రైతన్నలు- ప్రభుత్వ స్పందన ఎప్పుడు?**



ఈ ప్రాంతంలో గురువారం సంభవించిన అకాల వర్షంతో అనేక తోటలు, పంటలు నష్టపోయాయి. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వ అధికారులు సంఘటన స్థలానికి రాకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "పంట నష్టపోతే మమ్మల్ని ఎవరు ఆదుకోవాలి? ప్రభుత్వం స్పందించకపోతే మేము ఎలా బతకాలి?" అని ప్రశ్నిస్తున్నారు గ్రామస్థులు. గోపా నాయక్ వంటివారు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి తోటలు కాపాడేందుకు ఎన్నో రాత్రులు నిద్రలేక పనిచేశారు. ఇప్పుడు వారి ఆశలు అర్ధాంతరంగా ఆగిపోయాయి.

**- 'కౌలు రైతులపై ప్రభుత్వం దృష్టి సారించాలి" - గ్రామస్థుల డిమాండ్**

బంగారి గూడెంలో చాలా మంది రైతులు కౌలుదారులే. కౌలు తీసుకుని సాగు చేస్తున్న ఈ రైతులకు ప్రభుత్వ పథకాలు చాలావరకు అందవు.

"సొంత భూమి ఉన్న రైతుకే పరిహారం ఇస్తారా? కౌలుదారులు ఎక్కడకు?" అని ప్రశ్నిస్తున్నారు గ్రామ పెద్దలు.

గోపా నాయక్ లాంటి కౌలుదారులకు ప్రత్యేక నష్టపరిహారం ప్యాకేజీ రూపొందించాలి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు సమిష్టిగా డిమాండ్ చేస్తున్నారు.

**-"పక్కనే ఉన్న రైతన్న కన్నీరు చూడండి" - ప్రజలకు పిలుపు.**

ప్రతి రైతన్న కథ వెనక ఓ కుటుంబం ఉంది. గోపా నాయక్ తోట నాశనమయ్యే సమయంలో ఆయన భార్య, పిల్లలు కూడా వర్షంలో తడిసిపోతూ ఆ తోటను కాపాడాలని ప్రయత్నించారు. కానీ ప్రకృతి ముందు వారి ప్రయత్నాలు వృథా అయ్యాయి."రైతన్నల కన్నీరు దేశ భవిష్యత్తు కన్నీరు. గోపా నాయక్ లాంటి రైతుల కష్టాన్ని మనం అర్థం చేసుకోవాలి," అంటూ స్థానిక యువకులు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్థులంతా సంఘీభావంగా ఆయన ఇంటికి వెళ్లి మద్దతు పలుకుతున్నారు. ప్రభుత్వం ఈ సందర్భాన్ని గమనించి బాధిత రైతన్నలకి న్యాయం చేయాలని కోరుతున్నారు.



# ఇలాంటి రోజొస్తుందని ముందే ఊహించా



'సోషల్ మీడియాపై ప్రజల్లో పెరిగిపోతున్న వ్యామోహం చూసి ఇలాంటి రోజు ఒకటొస్తుందని నేను ముందే ఊహించా.' అన్నారు బాలీవుడ్ నటి తాప్సీ పన్ను. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ మిషా అగర్వాల్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం ప్రస్తుతం బీటౌన్‌లో చర్చనీయాంశమైంది. ఆన్‌లైన్‌లో తనని అనుసరించే వారి సంఖ్య తగ్గడం వల్లే మిషా ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ విషయంపై తాప్సీ తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.'కుటుంబ సభ్యులు చూపిస్తున్న ప్రేమకంటే ఆన్‌లైన్ ప్రేమపైనే జనాలు ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు. మనిషికి జీవితానికి మించింది వేరొకటి ఉండ దు. కానీ జీవితం కంటే ఫాలోవ ర్స్ సంఖ్యకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారంటే వీళ్లని ఏమనాలి? ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించుకున్న డిగ్రీలను సైతం లైకులు, కామెంట్స్ డామినేట్ చేస్తున్నాయి. ఈ ప్రమాద ఘంటిక మోగి చాలాకాలమైంది. సమాజమే ఇంకా గుర్తించలేదు' అంటూ బాధను వ్యక్తం చేశారు తాప్సీ.

# ఆసక్తి కలిగిస్తున్న 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్

ప్రముఖ కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళ్లుతున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు 'భకాసుర రెస్టారెంట్'. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్దమైంది.ప్రమోషనల్ భాగంగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి. ప్రతి సన్నివేశం అందరికి ఎంతో థ్రిల్‌ను పంచుతుంది. ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా ఇది ఉండబోతుంది. నటుడిగా ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు. ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ.

# తడబడుతున్న కెరీర్...



అదృష్టం ఒకసారి తలుపు తడితే... దురదృష్టం తెరిచే వరకూ కొడుతుందని పెద్దలు చెబుతుంటారు. తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య విషయంలో అది నిజమేననిపిస్తోంది. ఒక్కసారిగా 'బేబీ' మూవీతో లైమ్ లైట్ లోకి వచ్చిన వైష్ణవి చైతన్య కెరీర్ ఇప్పుడు అగమ్యగోచరంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. షార్ట్ ఫిలిమ్స్ నుండి వెండితెరపైకి అడుగుపెట్టిన వైష్ణవి చైతన్య తొలి రోజుల్లో చిన్న చిన్న పాత్రలకే పరిమితమైంది. చెల్లెలి పాత్రలతో అలా ఇలా కనిపించి... ఒక్కసారిగా 'బేబీ'తో ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్ కేటగిరిలోకి చేరిపోయింది. ఒక్క అవకాశం... ఒకే ఒక్క అవకాశం... అంటూ ఎదురుచూసే వందలాది మంది అమ్మాయిలలో ఎవరికో గానీ దక్కని ఛాన్స్ వైష్ణవికి 'బేబీ'తో దక్కింది. తొలుత ఆ సినిమా చేయడానికి అమ్మడు కాస్తంత ఆలోచించినా... చివరకు పాత్రను ఓన్ చేసుకుని బాగా పండింది. నటిగా మంచి మార్కులు పడటమే కాదు... వైష్ణవికి పలు అవకాశాలను తెచ్చిపెట్టింది 'బేబీ' చిత్రం. అయితే... 'బేబీ'తో ఒకసారి వైష్ణవి చైతన్య తలుపు తట్టింది అదృష్టదేవత. కానీ ఇప్పుడు దురదృష్టదేవత మాత్రం ఆమెను ఓ పట్టాన వదిలిపెట్టేలా లేదు. 'బేబీ' తర్వాత ఏకంగా దిల్ రాజు బ్యానర్ లో ఛాన్స్ దక్కించుకుంది వైష్ణవి. నిర్మాత శిరీష్ తనయుడు ఆశిష్ సరసన 'లవ్ మీ'లో నటించింది. బట్.. ఆ సినిమా ఊహించని విధంగా దారుణంగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దాంతో ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ బ్యానర్ లో చేస్తున్న 'జాక్'తో ఆ లోటును అధిగమించగలనని వైష్ణవి భావించింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'జాక్' కూడా పరాజయం పాలు కావడంతో అమ్మడికి ఇప్పుడేమీ పాలు పోవడం లేదు. నిజానికి 'లవ్ మీ'తో పోల్చితే... 'జాక్'లో ఆమెది అస్సలు ప్రాధాన్యం ఉన్న పాత్రే కాదు. కానీ సినిమా సక్సెస్ అయితే చాలు అని వైష్ణవి భావించినా... అది కూడా జరగలేదు.ఇదిలా ఉంటే... వైష్ణవి ఇప్పుడు మరోసారి ఆనంద్ దేవరకొండ సరసన ఓ సినిమాలో చేస్తోంది. 'నైన్టీస్' వెబ్ సీరిస్ కు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా తనను తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందని 'బేబీ' భామ భావిస్తోంది. అయితే... 'బేబీ' హిట్ అయిన తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవితోనే ఓ కొత్త దర్శకుడితో సినిమా తీస్తున్నట్టు ఎస్.కె.ఎన్., సాయి రాజేశ్ ప్రకటించారు. కానీ ఆ తర్వాత వైష్ణవితో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆ సినిమా ఆగిపోయిందని తెలుస్తోంది. బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలు ఫ్లాప్ కావడంతో వైష్ణవి కూడా కొత్త అవకాశాల కోసం అర్రులు చాచకుండా ఆచితూచి అడుగులు వేయాలని అనుకుంటోందట. మరో గ్రాండ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న వైష్ణవి కోరిక ఎప్పుడు నెరవేరుతుందో



# హైదరాబాద్ జోష్ 'దేత్తడి'

అగ్ర నిర్మాత దిల్‌రాజు తెరకెక్కిస్తున్న 60వ చిత్రానికి 'దేత్తడి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఆశిష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా ఆదిత్య రావు గంగసాని దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. గురువారం హీరో ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా సినిమా టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'హైదరాబాద్ నేపథ్య కథాంశమిది.ఇక్కడి యువత తాలూకు జోష్, వారిదైన ప్రత్యేక కల్చర్‌ను ఆవిష్కరిస్తుంది. ఆద్యంతం చక్కటి వినోదంతో పాటు హృదయాన్ని స్పృశించే భావోద్వేగాలుంటాయి. మాస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో హీరో ఆశిష్ డప్పు వాద్యకారుడి గెటప్‌లో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, రుతమ్ స్టోరీ ల్యాబ్, నిర్మాతలు: దిల్‌రాజు, శిరీష్, దర్శకత్వం: ఆదిత్యారావు గంగసాని.

# అదృష్టం అంటే ఈ అమ్మడిదే.. సూర్యకు జోడిగా స్టార్ హీరోయిన్



తమిళ్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తూ హిట్స్ అందుకుంటున్నాడు దర్శకుడు వెంకీ అట్లూరి. తెలుగులో హీరోగా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత దర్శకుడిగా మారాడు వెంకీ అట్లూరి. ఇటీవలే ధనుష్ హీరోగా నటించిన సార్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఆతర్వాత దుల్కర్ సల్మాన్ తో కలిసి లక్కీ భాస్కర్ సినిమా చేశాడు. ఈ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు స్టార్ హీరో సూర్యతో కలిసి సినిమా చేస్తున్నాడు వెంకీ అట్లూరి. ఇప్పటికే ఈ సినిమా ఫిక్స్ అయ్యింది. సూర్య రీసెంట్ గా రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా మంచి టాక్ తో దూసుకుపోతుంది.ఇక ఇప్పుడు సూర్య, వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పనులు ఇప్పటికే మొదలు పెట్టేశాడట్ వెంకీ. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ను కూడా ఫిక్స్ చేశారని తెలుస్తుంది. వెంకీ , సూర్య కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో కీర్తిసురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. ఇప్పటికే కీర్తిసురేష్ ను సంప్రదించారని ఆమె కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. అయితే ఇటీవలే నితిన్ హీరోగా నటిస్తున్న ఎల్లమ్మ అనే సినిమాలోనూ కీర్తి హీరోయిన్ గా చేస్తుందని టాక్ వచ్చింది. కానీ ఆ సినిమా నుంచి కూడా ఆమె తప్పుకుందని అంటున్నారు.

Printed published owned by podila Venkata Ramana printed at Kiran printers HN.2-27/p-83/82 published from podila publications HNo.2-27/p-83/82 editor p. Venkataramana rni no APTEL/2011/39851 mobile number no 9133399979/7330899979 email: samajika news 10@gmail.com www. Samajika Telangana daily.in